




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 289 | బుధవారం 27 నవంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 289 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 27 WEDNESDAY NOVEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


## జనవరి 10 నుంచి 19 వరకూ తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం

***వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి సమీక్ష***

***పది రోజులూ వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఇతర ఆర్జిత సేవల రద్దు***

***సాధారణ భక్తులకు ఎక్కువ దర్శన సమయం, ఇతర అంశాలపై రెండు వారాల్లో మరో సమీక్ష సమావేశం***



అమరావతి: వైకుంఠ ఏకాదశిని పురస్కరిం చుకుని తిరుమలలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకూ పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనానికి అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. స్థానిక అన్నమయ్య భవనంలో టీటీడీ వివిధ శాఖల ఉన్నతాధికా రులతో సోమవారం ఆయన సమావేశమై వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై సమీక్షించారు. వైకుంఠ ఏకాదశికి నలభై రోజులు మాత్రమే ఉండటంతో సన్నద్ధం కావాలని ఆయా శాఖల అధికారులందరినీ ఆదేశించారు. వైకుంఠ ద్వార దర్శనాల్లో సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సాధారణ భక్తులకు ఎక్కువ దర్శన సమయం కల్పించేలా జారీ చేయాల్సిన టికెట్ల కోటా, ఇతర అంశాలపై రెండు వారాల్లో మరో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వైకుంఠ ఏకాదశికి సరిపోయే పూల అలంకరణలు, వసతి, శ్రీవారి సేవకులు, స్కాట్‌లను నియమి ంచడం, ట్రాఫిక్ నిర్వహణ, పారిశు ధ్యం, ఇతర అంశాలపై కూడా ఆయన చర్చించారు. వైకుంఠ ఏకాదశి పది రోజుల్లో ప్రోటోకాల్ విఐపీలు మినహా ఇతర వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకూ పది రోజుల పాటు చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, ఆర్మీ, ఎన్ఆర్ఐ దర్శనాలు, ఇతర ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు వెల్లడించారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో పది రోజుల పాటు ఉదయం 5 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకూ అన్నప్రసాదం పంపిణీ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీవీఎస్‌వో శ్రీధర్, సీఈ సత్యనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పిల్లలకు అర్థమయ్యేలా భారత రాజ్యాంగాన్ని తీసుకురావాలి: నారా లోకేశ్



అమరావతి: భారత రాజ్యాంగాన్ని పిల్లలకు అర్థమయ్యేలా తీసుకురా వాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ సూచించారు. వచ్చే ఏడాది నుంచి ప్రతి విద్యార్థికి బాలల భారత రాజ్యాంగం ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. ఏపీ సెక్రటేరియట్‌లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఇతర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... 1949 నవంబర్ 26న ప్రజలకు నిజ మైన స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. రాజ్యాంగ రూపకర్తలను అందరం స్మరిం చుకో వాలని చెప్పారు. పిల్లలు, పెద్దలు అందరికీ అర్థమయ్యేలా రాజ్యా ంగాన్ని అందు బాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. పిల్లలే భారత భవిష్యత్తు అని చెప్పారు.మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ... సర్వస త్తాక గణ తంత్ర దేశంగా భారత్ ను ప్రపంచంలో నిలబెట్టింది మన రాజ్యాంగమే అని అన్నారు. రాజ్యాంగాన్ని సరిగా అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు.

## భారతదేశంలో జీవించే హక్కు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించింది

రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 26 : వెనుకబడిన సామాజిక వర్గాల ఆర్థిక, సామాజిక, రాజకీయాలలో సమానత్వానికి ప్రజాస్వామ్యం సంరక్షణగా నిలిచిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. పిజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన అంబే ద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్ప మాలలతో ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధశాఖల జిల్లా అధికారులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. దేశంలోని భిన్న కులాలు, మతాలు, రాజకీయ అసమానతలను తొలగించి ఐక్యతతో



జీవించడానికి రాజ్యాంగం అవకాశం కల్పించి ందని కలెక్టర్ చెప్పారు. భారతదేశంలో జీవించే హక్కు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించి దన్నారు. విదేశీయులకు సైతం స్వేచ్ఛగా మన దేశంలో జీవించటానికి అవకాశాలు ఇచ్చిం దన్నారు. హక్కులు ఉల్లంఘన జరిగితే వాటిని సాధిం చుకునే అవకాశం రాజ్యాంగ కల్పిం చిందని ప్రతి ఒక్కరూ గుర్తుం చుకోవా లన్నారు. దేశానికి ప్రభుత్వ వ్యవస్థ శరీరం లాంటిది అయితే రాజ్యాంగం ఆత్మ లాంటిదని ఆయన వర్ణించారు. అనగా రిన వర్గాల హక్కుల పరిరక్షణ కొరకు ఎస్టి ఎస్సి, బిసి, మహిళా, హిజ్రాలకు కమిషన్ లు సమర్థంగా పనిచేస్తు న్నాయన్నారు. అంటరా నితనం నిర్మూల నకు రాజ్యాంగం ఓ గొప్ప ఆయుధంలా నిలిచిం దన్నారు.

2వ పేజీలో

## ఈవీఎంల స్థానంలో పేపర్ బ్యాలట్లతో ఎన్నికలు-సుప్రీం కీలక తీర్పు..

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా తాజాగా జరిగిన లోక్ సభ ఎన్నికలతో పాటు పలు ఎన్నికల ఫలితాల తర్వాత ఈవీఎంల బదులు పేపర్ బ్యాలెట్లను వాడాలన్న డిమాండ్లు పెరుగుతున్నాయి. దేశంలో ఈవీఎంల ట్యాపరింగ్ జరుగు తోందని, ఫలితాలు కాస్త ఆలస్యమైనా పేపల్ బ్యాలెట్ల వాడకమే మిన్న అన్న వాదన వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇదే అంశంపై దాఖలైన ఓ పిటిషన్ పై కీలక తీర్పు వెలువరించింది.దేశంలో జరిగే ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌కు తిరిగి వెళ్లాలని కోరుతూ దాఖలైన ఓ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం కోర్టు.. దాన్ని తోసిపుచ్చుతూ కీలక తీర్పు ఇచ్చింది. మీరు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంలు (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) ట్యాంపరింగ్ జరగవని, ఓడిపోయినప్పుడు



మాత్రమే ఇలా ఈవీఎంలు ట్యాంపరింగ్‌కు జరుగుతా యా అని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీబీ వరాలే తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం పిటిషనర్ ను ప్రశ్నించింది. ఎన్నికల సమయంలో ఓటర్లకు డబ్బు, మద్యం లేదా ఇతర వస్తువులతో ప్రభావి తం చేసినట్లు తేలితే కనీసం ఐదేళ్లపాటు అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని పిటి షనర్ కేఏ పాల్ సుప్రీంకోర్టును కోరా రు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు.. మీకు ఇలాంటి అద్భుతమైన ఐడియాలు ఎలా వస్తాయని ప్రశ్నించింది. మూడు లక్షల మంది అనాథలు, 40 లక్షల మంది వితం తువులను రక్షించిన సంస్థకు అధ్యక్షుడు ఎవరు అని కేఏ పాల్ ను ప్రశ్నించింది. అలాంటి సేవా నేపథ్యం కలిగిన మీరు రాజకీయాల్లోకి ఎందుకు దూరుతు న్నార ని సుప్రీంకోర్టు కేఏ పాల్ ను ప్రశ్నిం చిం ది. టెస్లా సీఈఓ ఎలోన్ మస్క్ ఈవీ ఎంలను ట్యాంపరింగ్ చేయ వచ్చని అన్నా రని, ఏపీ సీఎం చంద్రబాబు, విపక్ష నేత జగన్ కూడా ఈవీఎంలను ట్యాంపరి ంగ్ చేయవచ్చని చెప్పారని పిటి షనర్ తెలి పారు. చం ద్రబాబు ఓడిపో యి నప్పు డు ఈవీఎంలను ట్యాం పరింగ్ చేయ వచ్చని అన్నారని, ఇప్పుడు జగన్ ఓడిపో యి అదే అంటున్నారని కేఏ పాల్ తెలిపారు.

## అదానీ సంస్థతో వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధం: గుడివాడ అమర్ నాథ్


- ***సెకీతో వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్న అమర్ నాథ్***
- ***రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని మండిపాటు***
- ***ప్రజలకు ప్రశ్నించే హక్కు లేకుండా చేశారని విమర్శ***

అమరావతి:సోలార్ విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి అదానీ సంస్థతో వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకోలేదని మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్ నాథ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతోనే ఒప్పందం చేసుకుందని చెప్పారు. అదానీ సం స్థతో వైసీపీ ప్రభుత్వం ఒప్పందం కుదు ర్చుకుందని నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని... నారా లోకేశ్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం అమలవు



తోందని అమర్ నాథ్ చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు ప్రశ్నించే హక్కు లేకుండా చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో కార్య క్రమాలను అమలు చేశామని చెప్పారు. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహాన్ని జగన్ ఏర్పాటు చేశారని తెలిపారు. రైల్వే భవనాల నిర్మాణానికి తమ ప్రభుత్వం 52 ఎకరాలను కేటా యిచిందని చెప్పారు. రాజ్యాంగ దినో త్సవం సందర్భంగా విశాఖలో వైసీపీ నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## మహారాష్ట్ర తదుపరి సీఎం ఎవరనే అంశంపై సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు




న్యూఢిల్లీ : మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవ రనే అంశంపై శివసేన ( యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కావొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా చేశారని తెలిపారు.ఇక, తమ పార్టీ కోసం ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సొంతగా నిర్ణయం తీసుకో లేరన్నారు. వీరిద్దరి పార్టీలు ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కనుసన్నల్లో నడుస్తాయ న్నారు. ప్రస్తుతం బీజేపీ మెజార్టీ సీట్లు సాధించిందని, కాబట్టి కూటమిలోని ఇతర పార్టీల వారికి అవకాశం ఉండకపో వచ్చన్నారు .మహారాష్ట్ర ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం నేటితో ముగియ నుంది. గడువులోగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుంటే రాష్ట్రపతి పాలన విధించాల్సిన పరిస్థితి ఏర్పడు తుందని వార్తలు వస్తున్నాయి. బీజేపీ మెజార్టీ సీట్లు గెలిచిన ందున ఆ పార్టీకి అవకాశం వస్తుందని, దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అవుతారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఈవీఎంలపై దేశవ్యాప్తంగా ఆందోళన

***రాజ్యాంగ దినోత్సవం వేళ జగన్ కీలక ట్వీట్..!***

అమరావతి: ఏపీలో గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలయ్యాక అం దుకు కారణాల్ని వెతికే క్రమంలో ఈవీఎం పనితీరుపై తొలిసారి ప్రశ్నలు వేయడం మొదలుపెట్టిన మాజీ సీఎం వైఎస్ జగన్ దాన్ని కొనసాగిస్తున్నారు. ఇవాళ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మరోసారి ఈవీ ఎంల పనితీరుపై ప్రశ్నలు, బ్యాలట్ పేపర్ల వాడకాన్ని గుర్తుచేస్తూ జగన్ ఎక్స్ లో పోస్టు



పెట్టారు. ఇందులో దేశవ్యాప్తంగా ఈవీఎంలపై ఆందోళన పెరుగుతోందన్నారు. మన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య రిపబ్లిక్ మనకు న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వానికి హామీ ఇస్తుందని జగన్ తెలిపారు. మనం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పుడు, దాని ప్రాముఖ్యతను ప్రతిబింబించాలని, దాని మార్గదర్శక సూత్రాలకు మన అచంచలమైన నిబద్ధతను పునరుద్ఘాటిద్దా మని జగన్ పిలుపునిచ్చారు.అదే సమయంలో ఈవీఎల పనితీరును జగన్ ప్రశ్నించారు.ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవ డమే ప్రజాస్వామ్యానికి మూల స్తంభ మని, ఈవీఎంల పనితీరు గురించి దేశవ్యాప్తంగా విస్తృతంగా ఉన్న ఆందో ళన ఈవీఎంల యొక్క వాస్తవికతను ప్రశ్నించడానికి,, ప్రపంచ వ్యాప్తంగా మెజారిటీ దేశాలలో ఉన్న పద్ధతిలో బ్యాలెట్ పేపర్లతో ఎన్నిక లకు ఎందుకు వెళ్లకూడదని మనల్ని మనం ప్రశ్నించు కునేలా చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యం ప్రబలంగా ఉండటమే కాకు ండా అభివృద్ధి చెందేలా చూడాలని కోరారు.%ఇటీవలి కాలం లో మన దేశ పౌరులకు హామీ ఇచ్చిన అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కు అయిన వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేయ డానికి దూకుడుగా జరుగుతున్న ప్రయత్నాలూ ఆందోళన కలిగిస్తున్నాయని జగన్ తెలిపారు. ఈ పవిత్రమైన రోజున డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మన రాజ్యాంగాన్ని రూపొందించిన దార్శనిక నాయకులు, ఏకీకృత, సమాన భారతదేశం వైపు నడిపించారంటూ జగన్ గుర్తుచేసుకున్నారు.



## జగన్‌కు అదానీ లంచం వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు

అమరావతి: వైసీపీ ప్రభుత్వ హయాంలో సోలార్ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ కు అదానీ నుంచి ముడుపులు అందాయనే విషయం ఏపీలో కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంపై అమెరికా కోర్టులో కేసు నమోదయింది. ఈ నేపథ్యంలో సెకీతో ఒప్పందంపై విచారణ జరపాలని కోరుతూ సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ వ్యవస్థాపకుడు నలమోతు చక్రవర్తి ఏపీ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. జగన్ కు రూ. 1,750 కోట్ల లంచం ఇచ్చినట్టు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీయాలని కోరారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## హెచ్చరిక.. మార్గదర్శనం..

మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అధికార కూటములు గెలుపొందాయి. మహారాష్ట్రలో బిజెపి, ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన, అజిత్ పవార్‌కు సంబంధించిన ఎన్‌సిపి మహాయుతి ఫ్రంట్ సాధించిన అనూహ్య విజయం ఆశ్చర్యపరుస్తుంది. 288 స్థానాలున్న మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సాధారణ మెజార్టీ 145 స్థానాలు కాగా మహాయుతికి 234 స్థానాలొచ్చాయి. కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరేకు చెందిన శివసేన, శరద్ పవార్‌కు సంబంధించిన ఎన్‌సిపి ఫ్రంట్ మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ)కి 48 సీట్లే దక్కాయి. అంచనాలకు మించి ఓట్లు, సీట్లు రావడానికి బిజెపి సహజసిద్ధంగా ప్రయోగించిన హిందుత్వ కార్డు, అస్తిత్వ రాజకీయాలు ప్రధాన కారణం. కుల, మత, ప్రాంతీయ భావాలను తనకు అనుకూలంగా మరల్చుకోవడంలో, ఓట్లను సమీకరించడంలో సక్సెస్ అయిందని ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థమవుతుంది. మరాఠా కోటాను తానే తెరమీదకు తెచ్చి, నిరసనగా ఆందోళనలు చేస్తున్న తరగతులను సైతం తన వైపు తిప్పుకుంది. ఉచిత పథకాలొద్దని విపక్షాలకు సుద్దులు వల్లించే బిజెపి, అధికారం కోసం పలు సంక్షేమ పథకాలను ప్రకటించింది.గిరిజన రాష్ట్రం జార్ఖండ్‌లో జెఎంఎం నేతృత్వంలోని కూటమి ఘన విజయం బిజెపికి మింగుడు పడని వ్యవహారం. రాష్ట్రంలో 81 స్థానాలకుగాను జెఎంఎం ఫ్రంట్ 56 సీట్లు గెలుపొందింది. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎకి కేవలం 24 సీట్లొచ్చాయి. అవినీతి ఆరోపణల కేసులో జెఎంఎం చీఫ్, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేంద్ర బిజెపి సర్కార్ జైలులో పెట్టించింది. సార్వత్రిక ఎన్నికలకు బయటికి రానీయలేదు. బెయిల్ రాకుండా అడ్డుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాలతో మాత్రమే హేమంత్‌కు బెయిల్ లభించింది. హేమంత్ జైలులో ఉండగా కొన్నాళ్లు సిఎంగా పని చేసిన ఆయన సోదరుడు చెంపయి సోరెన్‌ను బిజెపి తమలో చేర్చుకున్నా, ప్రధాని మోడీ, ఇతర బిజెపి పెద్దలు హేమంత్ అవినీతి పరుడంటూ పెడబొబ్బలు పెట్టినా, మత విద్వేషాలు, ఎస్‌టి, నాన్-ఎస్‌టి విద్వేషాలు రెచ్చగొట్టినా ఆ కుట్రలను పటాపంచలు చేసి జెఎంఎం ఫ్రంట్‌కు ప్రజలు ఘన విజయం అందించారు. హేమంత్‌పై బిజెపి చర్యలన్నీ రాజకీయ కక్షతో కూడుకున్నవని గ్రహించి జెఎంఎం ఫ్రంట్‌కు రెండోసారి పట్టం కట్టి తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. హేమంత్ సారథ్యంలోని ప్రభుత్వమే తమ హక్కులను పరిరక్షిస్తుందని ఆదివాసీలు, ఇతరులు సైతం నమ్మారు. జెఎంఎం కూటమి విజయానికి అది ప్రకటించిన, ఇంతకు ముందు అమలు చేసిన సంక్షేమ పథకాలూ కారణమే.మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల ఫలితాలు పలు హెచ్చరికలతో పాటు మార్గదర్శనమూ కావిస్తున్నాయి. ప్రపంచ ద్రవ్య పెట్టుబడికి, నయా-ఉదారవాద విధానాలకు దేశానికి మహారాష్ట్ర ముఖద్వారం. ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం నాగ్‌పూర్ ఈ రాష్ట్రంలోనిదే. అందుకే మహారాష్ట్ర చేజారి పోకుండా ఎన్నికల ప్రకటనలో జాప్యం సహా అన్ని పాచికలనూ బిజెపి వాడింది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించిన విపక్ష ఎంవిఎ చివరి వరకు ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉంది. సీట్ల సర్దుబాట్లలో అసంతృప్తులు, పార్టీల ఆధిపత్య ధోరణి ఎంవిఎను ఘోరంగా దెబ్బతీసింది. జార్ఖండ్‌లో బిజెపి కుయుక్తులను జెఎంఎం కూటమి సమర్థవంతంగా ఎదుర్కొని విజయ తీరాలు చేరింది. మహారాష్ట్రలో మోడీ చరిష్మా పని చేసిందని ఊరేగుతున్న బిజెపికి జార్ఖండ్‌లో అదేమైందో విశదీకరిస్తే బాగుంటుంది. అటవీ రాష్ట్రమైన జార్ఖండ్‌లో సహజ వనరులను అదానీ, ఇతర కార్పొరేట్లకు ధారాదత్తం చేయాలన్న బిజెపి పన్నాగం పారలేదు. వయనాడ్‌లో ప్రియాంక గెలుపు ఊహించినదే. దేశ వ్యాప్తంగా ఉప ఎన్నికలు జరిగిన 46 అసెంబ్లీ స్థానాల్లో అత్యధికంగా అధికార కూటములు, పార్టీలు నెగ్గాయి. మహారాష్ట్రలో దహాను స్థానంలో సిపిఎం జయకేతనం వామపక్ష, ఆదివాసీ హక్కుల, కార్మిక, ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో స్వంతంగా మెజార్టీ కోల్పోయి కేంద్రంలో సంకీర్ణ సర్కారు నడుపుతున్న బిజెపికి హర్యానా, మహారాష్ట్ర గెలుపులు ఊతమిస్తున్నాయి. మతతత్వ-కార్పొరేట్ విధానాలను మరింత ముందుకు తీసికెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది. ప్రజలు అప్రమత్తతతో మెలగాలి.

## మన తోడు నీడ 75 వసంతాల రాజ్యాంగ దినోత్సవం



రాయల్ జర్నలిజం రాజంపేటనవంబర్ 26: రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి కర్నూలు ఎన్నికల అధికారి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మొదటగా 75 వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు న్యా యం, స్వేచ్ఛ సమానత్వం అందిస్తూ 1949 నవంబర్ 26న మన రాజ్యాంగం చట్ట సభలో అమోదించడం జరిగిందిప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కలిగినది మన భారత రాజ్యాంగం. రాజ్యాంగం గురించి తెలిసినా తెలియకపోయినా అర్థమైన అర్థం కాకుండా ఎలాంటి వివక్ష లేకుండా కంటికి రెప్పలా దేశంలోని ప్రజలందరినీ కాపాడుతుంది. 75 ఏళ్లుగా స్వేచ్ఛ స్వతంత్రాలకు అనుక్షణం ఊపిరి లోతుతుంది మన రాజ్యాంగం. 75 ఏళ్లుగా మన తోడు నీడ సామాన్యలు రక్షణ కూడగా రాజ్యాంగం ఉన్నదని భారతీయ పౌరులందరూ రాజ్యాంగం పుస్తకాన్ని కొని మన రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వి వి రమణ బిజెపి రైల్వే కోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి రాజంపేట మండలం ఉపాధ్యక్షులు డాక్టర్ వేణు ప్రసాద్ రాజు బిజెపి నాయకులు సిద్ధారెడ్డి సుబ్రహ్మణ్యం ఆచారి మహేష్ రమణ తదితరులు పాల్గొన్నారు

## రీ సర్వే వేగంగా పూర్తి చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 26: పిజిఆ ర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) లో నమోదైన అర్జీలను నాణ్యతతోనే పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పిజిఆర్ఎస్ పై అన్ని జిల్లాల కల 'క్టర్లతో రాజధాని నుంచి సి సి ఎల్ ఏ కమిషనర్ జయలక్ష్మి వీక్షణ సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లాలో నమోదయ్యే అర్జీల పరిష్కారంపై కమిషనర్ కు కలెక్టర్ వివరించారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలను తక్షణమే పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కలెక్టర్ చెప్పారు. అర్జీలు సమర్పించిన తక్షణమే వాటిని పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రీ సర్వే సాగుతోందని, తద్వారా వచ్చిన అర్జీలను ఆన్ లైన్ లో నిక్షిప్తం చేస్తున్నామన్నారు. నిషేదిత భూముల జాబితా నుంచి తొలగించిన భూమల వివరాలను పునః పరిశీలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సిసిఎల్ఏ కమిషనర్ జయలక్ష్మి ఆదేశించారు. రీ సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. నీటి తీరువా పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, సిపిఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో జీవించే హక్కు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించింది

(మొదటి పేజీ తరువాయి)

సమాజంలో అత్యంత వెనుకబడిన వారిగా గుర్తించిన ఎస్సీ, ఎస్టీ, బిసిలకు అన్నింటిలోనూ రిజర్వేషన్లు కల్పించిందన్నారు. ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత భారత రాజ్యాంగానికే దక్కిందన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో జీవించడానికి రాజ్యాంగం ప్రతి ఒక్కరికి హక్కు కల్పించిందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. పేదరికం నుంచి ప్రజలను బయటకు తీసుకురావడానికి రాజ్యాంగం అనేక చట్టాలను కల్పించిందన్నారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనేక చట్టాలను సమ్మిళితం చేస్తూ రాజ్యాంగాన్ని రచించారన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఎన్నో మైలురాళ్లను అధిగమించామని, ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం నిలిచిందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని భారత దేశం అభివృద్ధి నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యాతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన వివరించారు. రాజ్యాంగం స్ఫూర్తికి వ్యతిరేకంగా ఎవరైనా ఏ చట్టాలు తెచ్చినా వాటిని కొట్టివేసేలా సుప్రీంకోర్టు వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుందన్నారు. ప్రజలు సుభిక్షంగా జీవించడానికి రాజ్యాంగం అనేక హక్కులు కల్పించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ రాజ్యాంగం అనేక చట్టాలను రూపొందించిన విషయాలను ఆయన వివరించారు. రాజ్యాంగాన్ని రచించడానికి అంబేద్కర్ చేసిన కృషిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానంగా ఎదగడానికి



రాజ్యాంగం వేదికగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, జిల్లా అధికారులు, ఎస్సీ సంఘం నాయకులు, చారువాక, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుకు గురై మృత్యువోడికి చేరిన లక్కిరెడ్డిపల్లె ఎండిఓ కార్యాలయ ఏవో గురు ప్రసాద్

లక్కిరెడ్డిపల్లె రాయల్ జర్నలిజం నవంబర్26( అన్నమయ్య జిల్లా): లక్కిరెడ్డిపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ఏ ఓ గా విధులు నిర్వర్తిస్తున్న గురు ప్రసాద్ (58) మంగళవారం గుండెపోటు గురై హఠాన్మరనం పొందారు. ఈ సంఘటన మండలంలోని ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగులు లో తీవ్ర ఆందోళన కు గురయ్యారు. రోజులాగ్గే కార్యాలయానికి హాజరై విధులు నిర్వర్తిస్తూ ఒక మీడియా



ఛానల్ తో మాట్లాడుతూ ఉన్నట్టుండి టేబుల్ పైనే గురుప్రసాద్ కుప్పకూలిపోవడం అందరిని విస్మయానికి గురిచేసింది. తోటి సిబ్బంది గురు ప్రసాద్ కి ఏమైందో తెలియక 108 ను పిలిపించి హుటాహుటిన లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించిగా అప్పటికే గురు ప్రసాద్ మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో తోటి ఉద్యోగులు, సిబ్బంది షాక్ గురై య్యారు. ఎంపీడీవో కార్యాలయానికి రాగానే ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ చిరునవ్వులు చిందించే గురు ప్రసాద్ హఠాన్ మరణం తోటి ఉద్యోగ సిబ్బంది జీర్ణించుకోలేక పోతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గురు ప్రసాద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని తోటి సిబ్బంది గురు ప్రసాద్ భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు.

**గురు ప్రసాద్ మరణం నమ్మలేకపోతున్నాం :. ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి**

ఎంపీడీవో కార్యాలయం ఏ.వో. గురు ప్రసాద్ హఠాన్మరణం నమ్మలేకపోతున్నామని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జడ్పిటిసి రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ లు అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో గురు ప్రసాద్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గురు ప్రసాద్ భౌతికకాయాన్ని వారి బంధువులకు చేరేందుకు సిబ్బంది చొరవ చూపాలని సూచించారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి....వేణుగోపాల్ రెడ్డి



రామసముద్రం.నవంబర్ 26 రాయల్ జర్నలిజ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం తన జీవితాన్నే పణంగా పెట్టి రాజకీయాలకు వచ్చిన పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే తను క్రియాశీలక రాజకీయాలలోకి అడుగుపెట్టానని జనసేన నాయకుడు ఎన్టీఆర్ ట్రస్ట్ అధినేత, డాక్టర్ ఎన్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం పుంగనూరు పట్టణంలో జనసేన నాయకుడు వేణుగోపాల్ రెడ్డి భారీ బహిరంగ సభ నిర్వహించారు. వేలాదిమందిగా పాల్గొన్న ప్రజలు వేణుగోపాల్ రెడ్డి తొలి ప్రసంగంతో అడుగడుగునా కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటలకు స్థానిక బాలాజీ థియేటర్ వద్ద నుంచి జనసేన నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ ప్రదర్శన మొదలుపెట్టారు.ఎంబిటీ రోడ్ నుంచి గోకుల్ సర్కిల్ వరకు సాగిన ఈ ప్రదర్శనలో అడుగడుగునా వేణుగోపాల్ రెడ్డికి ప్రజలు నీరాజనం పట్టారు. ప్రతికూడల్లోనూ ఆయనకు మహిళలు హారతులు పట్టారు. అభిమానులు పుష్ప మాలలతో స్వాగతించారు. నియోజకవర్గంలోని పులిచెర్ల,రొంపిచర్ల,సదుం,సోమల,చౌడేపల్లి,పుంగనూరు రూరల్ పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది జన సందోహంతో సోమవారం పట్టణంలోని రోడ్లు క్రిక్కిరిసి పోయాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ జమీందారుల పాలనలో ఎంతో బాగుపడి,గత 15 ఏళ్లుగా దారుణంగా మోసపోయిన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేస్తారని అన్నారు. ఇంత కాలం పుంగనూరును మోసం చేసిన నాయకుల ఆటలు ఇక సాగవని హెచ్చరించారు.పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి సంపాదించడానికి రాలేదని ఆయన వెండితెరపై కనిపిస్తే కోట్ల వర్షం కురిసిపోతుందని అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి సాధారణ మనిషిలాగా రాజకీయాల్లోకి వచ్చి ప్రజల సమస్యలు గుర్తించి గత ప్రభుత్వంపై పోరాడి మీ కోటలు బద్దలు కొట్టకపోతే నా పేరు పవన్ కళ్యాణ్ కాదని హెచ్చరించి సాధించి చూపిన మార్గదర్శి పవన్ కళ్యాణ్ అన్నారు. రాజకీయాలలోకి వచ్చిన పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో కౌలు రైతులను భవన కార్మికులను ఆదుకోవడానికి రూ.30 కోట్లు ఖర్చు చేశారన్నారు.రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఎవరు వద్ద విరాళాలు లేకుండా తన సొంత నిధులతో రోజుకు రెండు కోట్లు ఖర్చు చేస్తూ తన పార్టీని తన కార్యకర్తలని కాపాడుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. పుంగనూరులో గత ఐదేళ్ల కాలంలో జరిగిన దారుణమైన అక్రమాలు అన్యాయాలు పవన్ కళ్యాణ్ కు మొత్తం తెలుసన్నారు. నియోజకవర్గాన్ని కాపాడుకునేందుకు,విద్య వైద్య ఆరోగ్య, ఉపాధి రంగాలలో ఉన్నత స్థాయి తీసుకెళ్లడానికి పవన్ కళ్యాణ్ స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. పుంగనూరులో యువశకం అండదండలతో పట్టణంతోపాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్యాయాలు ప్రశ్నించడానికి అక్రమాలు ఎదుర్కొనడానికి



పవన్ కళ్యాణ్ ఎంపిక చేసిన బాణమే వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంచి వ్యక్తిగా గొప్ప దాతగా మనసున్న వ్యక్తిగా పేరుపొందిన వేణుగోపాల్ రెడ్డి సారథ్యంలో జనసేన పార్టీ ప్రభంజనం మొదలవుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్వీఆర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జనసేన నాయకుడు శివకుమార్ రెడ్డి, విరూపాక్షి, రమణ, నరేంద్ర రెడ్డి,నారయణ రెడ్డి, నరేష్ రాయల్, చైతన్య రాయల్, వికాస్, భూషణ్, చరణ్, హరి నాయక్,బాలాజీ నాయక్, వెంకటేష్,చంద్ర,జయపాల్ రెడ్డి, భాస్కర రెడ్డి, వెంకటరమణ రెడ్డి, శంకర్ రెడ్డి, నాయుడు జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా భారత 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## విద్యార్థుల చేత అంబేద్కర్ కూడలిలో మానవహారం
## ఉపాధ్యాయులు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ



రామసముద్రం.నవంబర్ 26 రాయల జర్నలిజం.రామసముద్రం మండల కేంద్రంలో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మండల విద్యాశాఖ అధికారి హేమలత ఈస్ట్ పాఠశాల హెచ్ఎం హేమలత జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు రాజ్యాంగం వీరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ నుండి విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించే అంబేద్కర్ సర్కిల్ నందు మనోహరం నిర్వహించారు. రాజ్యాంగం వచ్చే 75 సంవత్సరాలు పూర్తి అయినందువలన దేశ ప్రజల గుండె చప్పుడు భారత రాజ్యాంగమని,ఆ రాజ్యాంగమే మనందరికీ శిరోధార్యం మండల విద్యాశాఖ అధికారిని హేమలత అన్నారు. ఈస్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు . ఇందులో భాగంగా మొదట రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాజ్యాంగ నిర్మాతలకు వందనాలు తెలిపారు.అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి

ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ఆమోదముద్రపడి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి బలం భారత రాజ్యాంగమన్నారు. ప్రతి వ్యక్తికి న్యాయం, సమాన హక్కులు అందించడం రాజ్యాంగం వల్లే సాధ్యమవుతోందన్నారు. జాతీయ ఐక్యత, సమగ్రతకు ఇదే శక్తిమంతమైన మంత్రమన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయిని జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలో ప్రతీ పౌరుడికి సమాన



హక్కులు కల్పించి, అందరికీ స్వేచ్ఛను అందించిన రాజ్యాంగ నిర్మాతలను ప్రతి ఒక్కరూ స్మరించుకుని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ప్రాథమిక హక్కులతో పాటు బాధ్యతలు కూడా ముఖ్యమైనవన్నారు. భారత రాజ్యాంగ రచన విధానం,దాని ప్రాధాన్యత గురించి వివరించారు.అనంతరం ఎంఈఓ హేమలత,ప్రధానో పాధ్యాయులు హేమలత ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయించారు. అలాగే ఆదర్శ పాఠశాల నందు రాజ్యాంగ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు. విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన చిత్రలేఖన విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్. పాఠశాల చైర్మన్ బాలాజీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎం ఆర్ సి లు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కుల-మతాలకు అతీతమైన నాయకుడు అంబేద్కర్



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 26 :న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన సుదినం రాజ్యాంగ ఆమోద దినోత్సవం అని బాపట్ల జిల్లా వైసీపీ దివ్యాంగులు విభాగం అధ్యక్షులు చల్లారామయ్య అన్నారు. ముందుగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవంను పురస్కరించుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ ప్రజలందరికీ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాల ప్రజలందరికీ మేలు జరుగుతుందని అన్నారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ రాజకీయంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మన భారత రాజ్యాంగం ద్వారానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్నాయని తెలియజేశారు. అలాగే మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కూడా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సంక్షేమ పథకాలు అందించి సుపరిపాలన అందించారని తెలియజేశారు. ప్రపంచ మేధావి పేద వర్గాల ఆశాజ్యోతి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో నడిబొడ్డున దేశంలోనే అతిపెద్ద విగ్రహంగా జగనన్న నిర్మించారని తెలియజేశారు. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగ హక్కులు ప్రతి ఒక్కరికి సమానంగా అందాలని హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం అందరికీ ఎంతైనా ఉందని చల్లా రామయ్య తెలిపారు.

# భారత రాజ్యాంగమే దేశంలో ప్రజలందరికీ పునాది



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 26: అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసి స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా బారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహానీయుడు బాబా సాహెబ్ అంబేడ్కర్ అని" జై భీమ్ రావ్ భారత పార్టీ " బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న భారత రాజ్యాంగ పితామహుడు, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి "జై భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు కొచ్చెర్ల వినయరాజు తో కలిసి పూలమాలవేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా పర్రె కోటయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క జ్ఞానంతో భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల నిద్రాహారాలు లేకుండా రాయటం జరిగింది. ఈ భారత రాజ్యాంగమే దేశంలో ఉన్న ప్రజలందరికీ పునాది అని అంతే కాకుండా ఈ దేశాన్ని గౌరవిస్తూ రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ని ఈ రాజకీయ నాయకులు అమలు చేస్తే ప్రపంచంలోనే భారతదేశం అత్యున్నతమైన స్థాయిలోకి వెళుతుందని జై భీమ్ రావ్ భారత పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భీమ్ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినారాజు పాల్గొన్నారు.

# సూర్యలంక బీచ్‌లో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల పోటీలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్26: క్రీడా పోటీలు యువతలోని నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 68వ అంతర్ జిల్లాల బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను జిల్లా కలెక్టర్ మురళి మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా ఎస్ జి ఎఫ్ జెండాను కలెక్టర్ ఆవిష్కరించగా, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం క్రీడాకారులు జిల్లాల వారీగా కవాతు నిర్వహించారు. క్రీడాకారుల నుంచి అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులను కలెక్టర్, శాసనసభ్యులు పరిచయం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ బీచ్ వాలీబాల్ బంతిని కొట్టి క్రీడాకారులలో స్ఫూర్తిని ంచారు. ముప్పాయపాలెం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కలెక్టర్ చెప్పారు. క్రీడలు ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంచుతా యన్నారు. యువత ఆరోగ్యం మెరు గుపడు తుం దన్నారు. మీ నైపుణ్యాలను మెరుగులు దిద్దుకో వడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. టీం గా పనిచేయడానికి స్ఫూర్తి నింపు తాయన్నారు. ఈ పోటీలలో విజేతలైన వారు అంతర్రాష్ట్ర పోటీలలో బహుమతులు సాధించాలన్నారు. ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని మరోసారి విజయం కొరకు ముందుకు పోటీ పడాలన్నారు. ఐకమత్యాన్ని మరింత



బలపరు స్తాయన్నారు. సముద్ర తీరం వెంబడి మంచి ఏర్పాట్లతో పోటీలు నిర్వహించడం సంతోష ˘దాయకమన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన 13 జిల్లాల క్రీడాకారులకు మంచి వసతి, భోజనం కల్పించాలని అధికా రులకు సూచి ంచారు. కార్తీక మాసంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. పర్యాటక రంగంగా ప్రసిద్ధి చెందిన సూర్యలంక బీచ్ లో అంతర్ జిల్లాల పోటీలు నిర్వహించడం సంతోషదాయకమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. అన్ని జిల్లాల క్రీడాకారులు బాపట్లకు వచ్చి బీచ్ వాలీబాల్ పోటీలలో పాల్గొనడం మంచి పరిణామం అన్నారు. సూర్యలంక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సూర్యలంక బీచ్ ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. కార్తీక మాసంలో సూర్యలంక బీచ్ లో లక్షల మంది ప్రజలు స్నానాలు ఆచరించడం, పూజలు చేస్తుంటారని వివరించారు. గెలుపు ఓటములు ఒకేలాగా స్వీకరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం చెప్పారు. ఓటమి పాలైన వారు ఛాలెంజ్ గా తీసుకుని మరో మారు గెలుపునకు కృషి చేయాలన్నారు. విజేతలైన వారు ఒడిస్సాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొని బహుమతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పి గ్లోరియా, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ కె పాల్ కుమార్, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి, 13 జిల్లాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# డి బి ఆర్ సి ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు




రాయల్ జర్నలిజం(బాపట్ల)నవంబర్ 26 : భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్య పాత్ర పోషించారని బాపట్ల దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సిటీ కోఆర్డినేటర్ నూతలపాటి శ్రీలత అన్నారు. మంగళవారం స్థానిక ఏ వి వి ఉన్నత పాఠశాల నందు రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు బాపట్ల దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సిటీ కోఆర్డినేటర్ నూతలపాటి శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వై.సత్యవతి మాట్లాడుతూ రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీ రాజ్యాంగ సభ, భారత రాజ్యాంగాన్ని ఆమోదించినది అయితే 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది మన కేంద్ర ప్రభుత్వం 2015 నవంబర్ 19 గెజిట్ నోటిఫికేషన్ ద్వారా నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించడం జరిగినదని చెప్పినారు. ఈ కార్యక్రమంలో డి బి ఆర్ సి సిటీ కోఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ 2017 నవంబర్ 26న మొదటి భారత రాజ్యాంగ దినోత్సవం అంబేద్కర్ జయంతి సందర్భంగా మన కేంద్ర ప్రభుత్వం నిర్వహించింది భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరునికి స్వతంత్ర భారతదేశంలో జీవించటానికి సమాన హక్కులను కల్పించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్య పాత్ర పోషించారు. మన భారత రాజ్యాంగంప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. ఈ రాజ్యాంగాన్ని రూపొందించటానికి రెండు సంవత్సరాల 11 నెలల18 రోజులు పట్టింది. రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, రాజ్యాంగ విలువలను ప్రచారం చేయడమే ఈ దినోత్సవం జరుపుకునే ముఖ్య ఉద్దేశం. భారత రాజ్యాంగ దినోత్సవమైన




నవంబర్ 26 ని "నేషనల్ లా డే" అని కూడా అంటారు. అనే విద్యార్థిని విద్యార్థులకు వివరించటం జరిగినది, అనంతరం స్కూలు నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో హెచ్ఎం వై సత్యవతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ జీవిత ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలి : అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్



రాయల్ జర్నలిజం (బాపట్ల ) నవంబర్ 26: దేశంలో ప్రజా స్వేచ్ఛకు, రక్షణకు లిఖిత పూర్వకంగా హక్కులు కల్పించబడ్డయని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ అధికారులకు సిబ్బందికి రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి రాజ్యాంగబద్ధంగా నడవాలని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పరాయి పాలన నుంచి విముక్తి పొందిన తరువాత మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు అనుగుణంగా వుండే విధంగా రచించబడిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య లిఖిత రాజ్యాంగం కలిగి ఉన్న దేశంగా మనకు ఇది ఎంతో గర్వకారణమన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజా స్వేచ్ఛకు, రక్షణకు లిఖిత పూర్వకంగా హక్కులు కల్పించబడ్డయన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా అంతిమంగా ప్రజలే సార్వభౌములు అనే విధానం ప్రకటించిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ పాత్ర కీలకమైనదన్నారు. పోలీసులు





సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో బాధ్యతాయుతమైన సేవలు అందించాలని సూచించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించారన్నారు. ఆ మహనీయుని జీవిత ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని, రాజ్యాంగ విలువలను, ప్రతిష్ట తను పెంచే విధంగా నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ వి.శ్రీనివాసరావు, ఆర్.ఐ లు మౌలుద్దీన్, శ్రీనివాసరావు, శ్రీకాంత్ లు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించిన రాజ్యాంగ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 26: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం నిర్మాణానికి చేసిన కృషిని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె .వెంకట మురళి ఐఏఎస్ అన్నారు. జిల్లాలో ఈ నవంబర్ 26 ను రాజ్యాంగ వ్యవస్థాపక వజ్రోత్సవ(75) దినోత్సవం గా జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఐఏఎస్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఈ మంగళవారం రాజ్యాంగ వ్యవస్థాపక దినం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పురపాలక సంఘ ఉన్నత పాఠశాల వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ వెంకట మురళి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించగా జిల్లా అధికారులు విద్యార్థులు అందరూ కలిసి ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్నారు. అనంతరం అందరూ మానవహారంగా ఏర్పడి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషిని స్మరిస్తూ నినాదాలు చేశా రు. ఈ సందర్భంగా చేరిన అధికారులు అనధికారులు విద్యార్థి విద్యార్థినులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో నవంబర్ 26 ఎంతో ఉత్కృష్టమైన దినమని ఆయన అభివర్ణించారు. ప్రపంచంలో అతి పెద్దదైన ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ రాజ్యాంగాన్ని ఆమోదించిన దినమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి అజరామరం అన్నారు. దేశ రాజధానిలో ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర రాజధానిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఉత్తర్వుల మేరకు ప్రతి జిల్లాలో రాజ్యాంగ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నాము..




ఈనాటి తరం నాటి తరం వారి త్యాగాలను స్మరించుకుంటూ స్ఫూర్తి పొందడమే నేటి దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మనకు స్వాతంత్రం 1947ఆగస్టు 15 న వచ్చినప్పటికీ మనకు రాజ్యాంగం రచించబడలేదు. రాజ్యాంగ పరిషత్తు ఏర్పడి, డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నియమింపబడిన అనంతరం రాజ్యాంగ నిర్మాణం 1949 నవంబర్ 26న వ్రాయటం పూర్తి చేయడం జరిగింది. . ఆ సందర్భాన్ని పురస్కరించుకొని మనము ఈ దినాన్ని రాజ్యాంగ వ్యవస్థాపక దినముగా జరుపుకుంటున్నాము. . మన రాజ్యాంగం ప్రకారం భారతీయులు ఏ విధంగా జీవించాలి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించుకోవాలి, వాటి సాధ్యా సాధ్యాలు వారి హక్కులు ఎలా పరిరక్షింపబడతాయి



మొదలైన అంశాలు రాజ్యాంగంలో పొందుపరచబడి ఉన్నాయి. భారత పౌరులందరి కొరకు ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు పొందుపరచబడి ఉన్నాయి . దేశంలో జరిగే ప్రతి కార్యకలాపాలు అన్నీ కూడా రాజ్యాంగానికి లోబడి జరిగి తీరవలసిందే రాజ్యాంగాన్ని అధిగమించి ఏమి చేయలేమని ఆయన అన్నారు. విదేశీయుల కొరకు కూడా కొన్ని హక్కులు ప్రతిపాదించబడి ఉన్నాయ న్నారు. ఈ దేశంలో వివిధ భాషలు ,మతాలు, కులాలు, సంస్కృతులు ఉన్నాయి. ఇలాంటి సందర్భంలో స్వార్థపరులైన బ్రిటిష్ వారిలో కొంతమంది భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ రాజ్యాంగం, విఫలమవుతుందని తలంచారు. అయితే అందుకు భిన్నంగా



నేటికీ 75 వసంతాలుగా భారతదేశంలో రాజ్యాంగం అమలు ఎంతో సక్రమంగా అమలు అవటం గమనార్హం. ఉపఖండంగా పరిగణించబడిన ఈ భారత దేశంలో ప్రజానీకం భిన్నత్వంలో ఏకత్వం కలిగి నేడు అభివృద్ధిలో ఐదవ ఆర్థిక శక్తిగా ఎదిగి అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడి గుండె మీద చెయ్యి వేసుకుని గర్వంగా నిలబడిన పరిస్థితి అని, ఈ దేశంలో విభిన్న కులాలు, మతాలు రాజకీయాలు ఉన్నప్పటికీ అందరిని ఒక తాటిపై నిలబెట్టే సామర్థ్యం కలిగినది మన రాజ్యాంగం అని ఆయన ఉద్ఘాటించారు. నేడు ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ మూడో స్థానానికి ఎగబాకి అభివృద్ధి చెందుతున్న దేశంగా కాక అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడడానికి స్వేచ్ఛ సమానత్వంసౌభ్రాతృత్వం తో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనరు రఘునాధ రెడ్డి, జిల్లా అధికారులు ,అనధికారులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తప్పును ప్రశ్నిస్తే కేసులా...

***అరాచక పాలనతో..అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచారు.***

***గాంధీజీ, అంబేద్కర్ లు కలలు కన్న గ్రామ సుపరిపాలన ఎక్కడ?...***

***జగన్ పైన నిరాధార ఆరోపణలతో పాలనను పక్కదారి పట్టిస్తున్న కూటమి ప్రభుత్వం...***

***ఎన్నికల హామీలను అమలు చేయక అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తున్న చంద్రబాబు నాయుడు..***

***మీడియా సమావేశంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి.***



రాయల్ జర్నలిజం రాయచోటి నవంబర్ 26బి అరాచక పాలనతో రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచారని వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనపై శ్రీకాంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు రాష్ట్ర ప్రభుత్వం తిలోదకాలు ఇవ్వడం మంచి సాంప్రదాయం కాదన్నారు. ఫలితంగా వ్యక్తి స్వేచ్ఛను హరింపచేస్తున్నారన్నారు. ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో ఆలోచించి వ్యక్తులను, కులాలతో విడదీస్తుండడం బాధాకరమన్నారు. ప్రభుత్వ వ్యతిరేఖ వార్తలను రాయకూడదని, ఎమర్జెన్సీ సమయంలో లేని విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఏ ఒక్కరూ గొంతు విప్పినా పోలీసుల ద్వారా భయబ్రాంతులకు గురిచేయడం, వారిని వ్యక్తిగతంగా బెదిరించడం, చట్టంలోని లొసుగుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కేసులుపెట్టి వేధింపులకు గురిచేయడం తగదన్నారు. ఎవ్వరిపై కూడా అసభ్యకర పోస్టులు పెట్టకూడదని, ముఖ్యంగా మహిళలను కించపరిచే పోస్టులను తమ పార్టీ సమర్థించదన్నారు.

**ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే కేసులా...**ప్రభుత్వ విధానాలలో తప్పిదాలను ఎత్తి చూపితే కూడా కూటమి ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందన్నారు. ఇటీవల రాయచోటి పట్టణంలో కత్తిపోట్లకు గురై,ఆసుపత్రిలో చేరినా పోలీసులు ఏ సెక్షన్ నమోదు చేయకుండా పంచాయతీలు చేశారన్నారు. కత్తితో పొడిచి, పేగులు బయటకు వచ్చి హత్యాయత్నం జరిగితే 307 సెక్షన్ క్రింద కేసు నమోదు చేయకుండా 324 సెక్షన్ పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు.

**రాజ్యాంగ విధానాలను తుంగలో తొక్కుతున్నారు...**

కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విధానాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. వ్యక్తులను, వ్యవస్థలను గౌరవించాలన్నారు. అధికారం ఏ ఒక్కరికీ శాశ్వితం కాదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. విలువలతో కూడిన రాజకీయాలను ఈ ప్రభుత్వం చేయాలని కోరారు.

విద్యుత్ యూనిట్ ను జగన్ రూ 2.49 కి కొనడం తప్పా?చంద్రబాబు యూనిట్ కు రూ4.50 కు కొంటే ఒప్పా? గతంలో జగన్ మోహన్ రెడ్డి విద్యుత్ యూనిట్ రూ 2.49 కు కొనడం తప్పా, చంద్రబాబు నాయుడు యూనిట్ రూ 4.50, రూ.6 కు కొంటే ఒప్పు ఎలా అవుతుందని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ ఒప్పందాలపై కేంద్ర ప్రభుత్వ సంస్థ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తో ఒప్పందం చేసుకుంటే ఆదానికి ఏమిటి సంబంధమన్నారు. లేని అంశాలను తీసుకువచ్చి జగన్ పైన బురదజల్లు తున్నారని ఆరోపించారు. విద్యుత్ ఒప్పందాలలో అవినీతి జరిగిందని చంద్రబాబు ప్రచారం చేయడం తగదన్నారు. జగన్ కన్నా తక్కువ రేటుకు విద్యుత్ ను కొనుగోలు చేస్తే తాము స్వాగతిస్తాం.. అభినందిస్తామన్నారు. మీరు అంతకన్నా తక్కువ ధరలకు విద్యుత్ కొనుగోలు చేయలేరని పరిస్థితులు తెలిసినా కూడా రాజకీయంగా చంద్రబాబు లబ్ది పొందాలని చూస్తున్నారన్నారు.

**ఉద్యోగులనూ మోసాగిస్తున్న ప్రభుత్వం...**

వైఎస్ఆర్ సిపి హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు మేలు జరగలేదని కూటమి నేతలు గగ్గోలుపెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ఆరు నెలలు అవుతున్నా ఇంతవరకు అమలు చేయకపోవడం ఏంటని ప్రశించారు. జగన్ సీఎం అయిన ఒక నెలకే 28 శాతం ఐ ఆర్ ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆ ఊసే లేదన్నారు. డి ఎస్ సి పైన కాలయాపన చేస్తున్నారన్నారు. ఒకటో తేదీనే జీతాలు అందిస్తామని ప్రగల్భాలు పలికిన కూటమి ప్రభుత్వం ఐదారు తేదీలు వచ్చినా జీతాలు ఇవ్వడం లేదన్నారు. డిఏ లు లేవు, ఐ ఆర్ లు లేవన్నారు. ఏ ఒక్కరి భాగోగులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గాంధీజీ, అంబేద్కర్ లు కలలు కన్న గ్రామ సుపరిపాలన, ప్రజాస్వామ్యంల కోసం కృషి చేస్తున్నారా? గాంధీజీ, అంబేద్కర్ లు కలలు కన్న గ్రామ సుపరిపాలన, ప్రజా స్వామ్యం కోసం కృషి చేస్తున్నారా?అని ఆయన ప్రశ్నించారు. ప్రజల చెంతకే జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకునివస్తే వాటిని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. వాలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామని చెప్పిన అధికార పార్టీ నేతలు ఆ వ్యవస్థే లేదని ఇప్పుడు చెప్పుచుండడం విడ్డూరంగా ఉందన్నారు. పని ఒత్తిడి, వేధింపులు తాళలేక ఆళ్ళగడ్డ జంబలదిన్నె కు చెందిన ఒక సచివాలయ ఉద్యోగి సచివాలయంలోనే ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఉద్యోగనియామకాలు లేవు..నిరుద్యోగ భృతి అందివ్వలేదు..విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ ఊసే లేదు...జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1.35 లక్షల శాశ్విత ఉద్యోగాలను కల్పించిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో 60 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్నా.. మీరు ఎన్ని ఉద్యోగ నియామకాలు చేపట్టారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగులకు రూ 3 వేలు నిరుద్యోగ భృతి అందచేస్తామని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ఇంటింటికీ ఒక వ్యాపార వేత్తను చేస్తామని కూటమి ప్రభుత్వ నేతలు ఆర్భాటంగా చెప్పారన్నారు. ప్రతి నిరుద్యోగికి ఇప్పటివరకు ఈ ప్రభుత్వం రూ 18 వేలు బాకీ పడిందన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. ఈ పాలనలో యువతకు ఉద్యోగ నియామకాలు లేవు.. నిరుద్యోగ భృతి అందివ్వలేదు.. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ ఊసే లేదని ఆయన ధ్వజమెత్తారు.

**రైతన్నలనూ దగా...**రైతులకు ఏడాదికి రూ 20 వేలు ఇస్తామని చెప్పి ఈ రోజుటికీ అందివ్వక రైతన్నలనూ దగా చేస్తున్నారన్నారు. కరవు పరిస్థితులు అలుముకుంటున్నాయన్నారు. ఎందుకు రైతులకు పెట్టుబడి నిధులు ఇవ్వలేకపోతున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**మహిళలకు వంచన..** జగన్ హయాంలో మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారన్నారు. సున్నవడ్డీ, డ్వాక్రా రుణ మాఫీ, చేయూత తదితర ఎన్నో పథకాలను అందించి మహిళా సాధికారతకు కృషి చేశారన్నారు. ఆరు నెలలు అవుతున్నా మహిళలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టిపెట్టలేదన్నారు. అమ్మఒడి ఎక్కడా అని ఆయన ప్రశించారు. 18 నుంచి 59 ఏళ్ళు ఉన్న మహిళలకు నెలకు రూ1500 ఇస్తామని చెప్పి ఆరు మాసాలవుతున్నా ఇవ్వలేదని, ఆరు మాసాలకు ఒకొక్కరికి రూ 9 వేలు ఎప్పుడు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ 1500 వేస్తామని పోస్టాపీసులలో ఖాతాలు తెరవాలని కొత్త డ్రామాలకు తెరలేపి, ప్రజలను రోడ్డుపైన నిలబెట్టారన్నారు. వైఎస్ఆర్ సిపి హయాంలో ప్రజలనూ ఏనాడూ రోడ్లపైన నిలబెట్టలేదన్నారు. కరోన సమయంలో జగన్ ప్రభుత్వం ప్రజలకు తోడుగా, **అండగానిలిచిందన్నారు.ప్రతి కుటుంబానికి రూ 1 లక్షనుంచి రూ 1.50 లక్షల వరకు ప్రభుత్వం బాకీ...**

కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి మేలు చేస్తామని హామీలు ఇచ్చి ఆరునెలలు అయినా ఇంతవరకు వాటి అమలుకు శ్రీకారం చుట్టడం లేదన్నారు. ప్రతి కుటుంబానికి రూ 1 లక్షనుంచి రూ 1.50 లక్షల వరకు ప్రభుత్వం బాకీ పడిందని,ప్రజలకు ఎప్పుడు బాకీలు తీరుస్తారని ఆయన డిమాండ్ చేశారు. జగన్ పైన అన్నీ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, అప్పుడు తిరుమల లడ్డూ, ఇప్పుడు విద్యుత్ ఒప్పందాలన్నారు. రాజ్యాంగ దినోత్సవం నాడు ఇవన్నీ మననం చేసుకోవాలన్నారు. ప్రజల్లో విశ్వాసం పెరిగేవిధంగా ప్రభుత్వం పాలన సాగించాలన్నారు. ప్రజలకు మంచి చేసే విషయంలోజగన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఐ.టి, పోర్ట్ ల నిర్మాణం, మెడికల్ కళాశాలల నిర్మాణాలపై ఈ ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. రాజ్యాంగ విలువలు గురించి ఎప్పుడూ చెప్పే చంద్రబాబు నాయుడు ఆచరించి చూపెట్టాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, కౌన్సిలర్ గౌస్ ఖాన్,బిసి సెల్ విజయ భాస్కర్ లు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవం ఆవిర్భావ దినోత్సవం సంబరాలు



రామసముద్రం నవంబర్ 26 రాయల్ జర్నలిజం : భారత రాజ్యాంగ దినోత్సవం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల ఎంపీపీ కుసుమ కుమారి రామసముద్రం మండలం అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు .ఈసందర్భంగా ఎంపీపీ కుసుమకుమారి మాట్లాడుతూ భారతదేశ విధి విధానాలను ప్రజల యొక్క హక్కులను ప్రజా ప్రయోజనాల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు 75 సంవత్సరాలు ఐన శుభసందర్భంలో ఎలా అయితే దేశ ప్రజల కోసం రాజ్యాంగం రచించబడిందో అదేవిధంగా దేశ ప్రజలకు కూడా అవినీతి రహిత పాలన అందించడం కోసం దేశ ప్రజల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతగానో పాటుపడ్డారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, ఏ పీ ఓ గౌరీ శంకర్, అంబేద్కర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కర్,మాల మాల మహానాడు మదనపల్లి నియోజకవర్గ సభ్యులు అంబరీష్, కొమ్ము నారాయణస్వామి,అరికెల పవన్,మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు వెంకటేష్,సత్యనారాయణ,సోము, తదితరులు పాలొగొన్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# భారత రాజ్యాంగం దినోత్సవం పట్ల మండల తాసిల్దార్ నిర్లక్ష్యం



రామ సముద్రం నవంబర్ 26 రాయల్ జర్నలిజం.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం గురించి ప్రపంచ దేశాలు గర్వపడుతున్నాయి. కానీ ఈరోజు రాజ్యాంగం ఎక్కడా అమలవుతుంది పేరుకు మాత్రం ఆయన పేరు వాడుకుంటారు.తప్ప ఏరోజైనా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని ఏ ఒక్కరికైనా గుర్తుపెట్టుకున్నారా రామసముద్రం మండల తాసిల్దార్ నిర్మాలదేవి బురద చల్లి రాజ్యాంగానికి విలువ లేకుండా చేస్తున్నారు. నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం రోజును మరిచి ఏదో కాలక్షేపానికి ఉద్యోగం చేస్తున్నట్లు వ్యవహరిస్తున్నారు. అలాగే సమయం 12 గంటలు అవుతున్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పూజ నిర్వహించవలసిన సంగతి మరిచారు. రాజ్యాంగ దినోత్సవం రోజును మాజీ మండల మాల మహానాడు అధ్యక్షుడు అంబరీష్ ఆమెకు గుర్తు చేసారు. ఆమెను ఆయన వివరణ కోరగా ఆమె ఈరోజు రాజ్యాంగ దినోత్సవమా అని ఆయనను ఆమె అడిగిందని ఆయన తెలిపారు. అప్పుడు ఆమె ఆయన మాటలకూ వెంటనే స్పందించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పూజ నిర్వహించి వేడుకను జరిపారు.ముఖ్యంగా ఎస్సీలు ఎస్టీలు బీసీలు మైనార్టీలు వెనకబడిన కులాల అందరూ రాజ్యాంగాన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం చాలా ఉంది సరైన సమయంలో రాజ్యాంగం అమలు కాకుంటే ప్రతి ఒక్క రైతుబిడ్డ తిరగబడాల్సిన అవసరం చాలా ఉంది సరైన సమయంలో రాజ్యాంగం అమలు కాకుంటే మనమే తిరగబడి మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంటుంది ప్రతి ఒక్కరూ దీన్ని గమనించి రాజ్యాంగం కాపాడాల్సిన బాధ్యత మన మీద ఉంది అంబరీష్ తెలిపారు.

# ఇజితిమ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



రాయల్ జర్నలిజం, చిన్నమండం, నవంబర్ 26:చిన్నమండం మండలం, మల్లూరు క్రాస్ వద్ద జరిగే ఇజితిమ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముస్లిం మత పెద్దలకు సూచించారు.మంగళవారం చిన్నమండెం మండలం, మల్లూరు క్రాస్ వద్ద ఇజితిమ వేడుకల గురించి ముస్లిం మత పెద్దలతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రా ప్రసాద్రెడ్డి మాట్లాడుతూ...డిసెంబర్ 7, 8 వ తేదీలలో జరిగే ఇస్తేమా వేడుకలు ఈసారి ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ వేడుకల నిర్వహణకు సంబంధించి కరెంటు, మంచినీరు, పారిశుద్ధ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మంత్రివర్యులు ఫోన్ ద్వారా వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వరి కల్లాలను పరిశీలించిన.... జెసి భార్గవ్ తేజ

రాయల్ జర్నలిజం (కాకుమాను) మండల పరిధిలోని చిన్న లింగాయపాలెం గ్రామంలో మంగళవారం వరి కోతల విధానాన్ని మరియు ధాన్యం కల్లాలను జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ మరియు సివిల్ సప్లయిస్ డి ఎం జి లక్ష్మీ పరిశీలించటం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన దాన్యమును పరిశీలించి కొనుగోలు కేంద్రంలోని సిబ్బంది అయిన టెక్నికల్ అసిస్టెంట్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో మాట్లాడుతూ ధాన్యం అమ్ముకోదలిచిన రైతులకు అందుబాటులో ఉంటూ సకాలంలో సేవలు అందించాలని తెలియజేశారు . కాకుమాను మండలంలోని వరి పండించే అన్ని గ్రామాలలోని రైతు



సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఉన్నారనీ ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముకోదల్చిన రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి 17 % లోపు తేమ ఉండేటట్లు చూసుకోవాలని తెలియచేశారు.సాధారణ రకము(కామన్) క్వింటా 2300/- రూ , 75 కేజీలకు గాను 1725 రూపాయలు మరియు గ్రేడ్ 'ఎ 'రకము క్వింటా 2320/- , 75 కేజీలకు 1740 రూపాయలు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది అని రైతులకు తెలియజేశారు.ఒకవేళ రైతు గోనెసంచులు కానీ హమాలీలు కానీ మరియు రవాణా కానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం లెక్కల ప్రకారం ఆ పైకం నేరుగా రైతుల ఖాతాలోకి దాన్యం సొమ్ముతో సహా చెల్లించబడుతుంది అని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె కిరణ్మయి,తహసిల్దార్ బి వెంకట స్వామి,వి ఏ ఏ హేమంత్, షణ్ముఖ క్షేత్ర పాల్ ,శివప్రసాద్ మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రజాప్రతినిధులకు భారతరాజ్యాంగం దిక్సూచి



రాయల్ జర్నలిజం రాజంపేట నవంబర్ 26: భారత రాజ్యాంగం మనందరికీ ఒక దిక్సూచి అని ఒంటిమిట్ట పంచాయతీ సెక్రెటరీ మంగళవారం మన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఒంటిమిట్టలోనే అంబేద్కర్ విగ్రహం వద్ద మన దేశ రాజ్యాంగ నిర్మాత, డా.బి. ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని ఆమోదింప చేసుకొని 75 సంవత్సరాలు అయింది.అని ,మన రాజ్యాంగం ప్రపంచం లో కెల్లా అత్యంత గొప్ప రాజ్యాంగం అని కొనియాడారు.ప్రభుత్వాలు మరియు దేశం లో ఉండే ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ఒక దిక్సూచి అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రెటరీ సుధాకర్, జనార్ధన్ బిజెపి మండల అధ్యక్షుడు బాలరాజు, బిజెపి సీనియర్ లీడర్ గంగిరెడ్డి, రామయ్య, సంఘ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# దేశ ప్రజల గుండె చప్పుడు రాజ్యాంగం




రాయల్ జర్నలిజం, రాయచోటి, నవంబర్26:దేశ ప్రజల గుండె చప్పుడు భారత రాజ్యాంగమని, ఆ రాజ్యాంగమే మనందరికీ శిరోధార్యం అని కడప జిల్లా ఉపవిద్యాశాఖాధికారి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం కడప నగరంలోని గీతం విద్యాసంస్థలలో నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుల శిక్షణా కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొదట రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాతలకు వందనాలు తెలిపారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించిఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ఆమోదముద్రపడి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి బలం భారత రాజ్యాంగమన్నారు. ప్రతి వ్యక్తికి న్యాయం, సమాన హక్కులు అందించడం రాజ్యాంగం వల్లే సాధ్యమవుతోందన్నారు. జాతీయ ఐక్యత, సమగ్రతకు ఇదే శక్తిమంతమైన మంత్రమన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయిని అపర్ణ మాట్లాడుతూ దేశంలో ప్రతీ పౌరుడికి సమాన హక్కులు కల్పించి, అందరికీ స్వేచ్ఛను అందించిన రాజ్యాంగ నిర్మాతలను ప్రతి ఒక్కరూ స్మరించుకుని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ప్రాథమిక హక్కులతో పాటు బాధ్యతలు కూడా ముఖ్యమైనవన్నారు. భారత రాజ్యాంగ రచన విధానం, దాని ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ప్రధానోపాధ్యాయులందరి చేత రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఏయంవో వీరేంద్ర , మాస్టర్ ఫెసిలిటేటర్స్ గా ఉన్న ప్రిన్సిపాల్స్ డాక్టర్ అనిత, డాక్టర్ సిఎన్ ప్రసాద్, సుందర్ రాజు, ఎంఈఓ రఫిక్ జాన్, అసిస్టెంట్ ఏఎంఓ రామాంజనేయరెడ్డి, అసిస్టెంట్ సిఎంఓ దశరథరామి రెడ్డి, వివిధ మండలాల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలు పై మెరుపు దాడి ఏడు మంది అరెస్ట్



రామసముద్రం.నవంబర్ 26 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండల%శీ%లో మంగళవారం రామసముద్రం ఎస్ఐ వెంకటసుబ్బయ్య పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఎస్ఐ వెంకటసుబ్బయ్య కథనం మేరకు మానేవారి పల్లి పంచాయతీ తుమకలపల్లి గ్రామము,ఊరి బయట డంప్ యార్డు పక్కన ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్న ఏడు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద 5,130 రూపాయలు నగదును మరియు 52 పేక ముక్కలు సీజ్ చేయడమైనది.

# మహారాష్ట్ర సీఎం పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా.. కొత్త ముఖ్యమంత్రి ఫడ్నవీస్ దాదాపు ఖరారు!

న్యూఢిల్లీ : మహారాష్ట్ర కొత్త సీఎంపై సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. ఫడ్నవిస్, షిండే మధ్య కుర్చీ నీదానీదా అన్నట్లుగా రాజకీయం సాగుతోంది. అయితే, ఫడ్నవీస్, అజిత్ పవార్‌తో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లారు షిండే. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ముంబైలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్‌కు రాజీనామా లేఖ సమర్పించారు. డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌తో కలిసి రాజ్‌భవన్‌కు వచ్చిన సీఎం షిండే తన రాజీనామాను అందజేశారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన, ఎన్సీపీల మహాకూటమి విజయం సాధించింది. నవంబర్ 23 న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 'మహాయుతి' కూటమి భారీ మెజారిటీ సాధించింది. మహాకూటమిలో భాగమైన బీజేపీ 132 సీట్లు, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) 41 సీట్లు గెలుచుకున్నాయి. అదే సమయంలో, మహా వికాస్ అఘాడిలో చేరిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) గరిష్టంగా 20 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 16 స్థానాలు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌చంద్ర పవార్) 10 స్థానాల్లో గెలుపొందాయి. సమాజ్‌వాదీ పార్టీ రెండు స్థానాల్లో గెలుపొందగా, ఇతరులు 10 స్థానాల్లో విజయం సాధించారు.మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. సీఎం పదవికి సంబంధించి ముంబైలో పలు దఫాలుగా సమావేశాలు జరిగినా ఢిల్లీలో ఖరారు కావాల్సి ఉంది. బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఢిల్లీకి వచ్చారు. అయితే భారతీయ జనతా పార్టీ పెద్దలు ఎవరినీ కలవకుండా ముంబైకి తిరిగి వచ్చారు. బీజేపీ అగ్రనేతలెవరినీ ఆయన కలవలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహ వేడుకకు హాజరైన తర్వాత ఫడ్నవీస్ తిరిగి విమానాశ్రయానికి వెళ్లినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. నిజానికి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి ఘనవిజయం సాధించింది. గెలుపు తర్వాత సీఎం ఎవరన్న దానిపై మల్లగుల్లాలు పడుతోంది. మహారాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం నేటితో ముగియనుంది. ఈరోజు సీఎం పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా సమర్పించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీని తర్వాత మహారాష్ట్రలో ఎవరి హస్తం ఉంటుందన్న ఉత్కంఠ నెలకొంది. ఫడ్నవీస్ సీఎం అవుతారా లేక ఏక్‌నాథ్ షిండేకు కమాండ్ వస్తుందా.. లేక అధికారం వేరొకరికి దక్కుతుందా అనేది ఇప్పటికిప్పుడు నిర్ణయించలేదు.మహారాష్ట్ర కొత్త సీఎంపై సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. ఫడ్నవిస్, షిండే మధ్య కుర్చీ నీదానీదా అన్నట్లుగా రాజకీయం సాగుతోంది. కీలక సమయంలో సంచలన ట్వీట్ చేశారు ఏక్‌నాథ్ షిండ్. తనను కలవడానికి రావొద్దంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే. తన ఇంటి ముందు హడావిడి చేయొద్దంటూ నేతలకు సూచించారు. కొత్త సీఎంపై ఇంకా స్పష్టత రాకపోవడంతో షిండే కామెంట్స్ ఆసక్తికరంగా మారాయి.

### సీట్ల పరంగా బీజేపీ అతిపెద్ద పార్టీ

మహారాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మరోసారి అతిపెద్ద పార్టీగా అవతరించింది. 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 స్థానాల్లో విజయం సాధించింది. శివసేన 57 సీట్లు, ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి. బీజేపీ అతిపెద్ద పార్టీ, అందుకే బీజేపీ ముఖ్యమంత్రి పీఠాన్ని ఆశిస్తోంది. అయితే ఇంకా ఎవరన్న దానికి సంబంధించి ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అయితే, ఫడ్నవీస్ ముఖ్యమంత్రి పదవికి బలమైన నేతగా పరిగణిస్తున్నారు.మహాయుతి ఏకనాథ్ షిండే నాయకత్వంలో మహారాష్ట్రలో ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ, రాజకీయ సమీకరణాలను సెట్ చేయడం ఫడ్నవీస్‌గా కనిపించింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి, మహాయుతికి తన వ్యూహంతో రికార్డ్ బ్రేకింగ్ విజయాన్ని అందించారు ఫడ్నవీస్. 2019లో ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కాలేకపోయారు. ఎందుకంటే ఉద్ధవ్ ఠాక్రే కూటమిని విచ్ఛిన్నం చేసి కాంగ్రెస్, ఎన్‌సిపితో కలిసి వెళ్లాలని నిర్ణయించుకున్నారు.అయితే, మీడియా కథనాల ప్రకారం, భారతీయ జనత పార్టీకి సీఎం పదవిని ఇవ్వాలని మహాకూటమిలో ఒప్పందం కుదిరినట్లు సమాచారం. దేవేంద్ర ఫడ్నవిస్ బీజేపీ నుండి ఈ బాధ్యతను పొందవచ్చని తెలుస్తోంది. శివసేన, ఎన్సీపీ వర్గాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో డిప్యూటీ సీఎం ఉంటారు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించిన నేపథ్యంలో సీఎం పదవి కోసం బీజేపీ, శివసేన మధ్య పోటీ నెలకొంది. నిజానికి ఏకనాథ్ షిండేను సీఎం చేయాలని శివసేన డిమాండ్ చేస్తోంది. బీజేపీ ఎక్కువ సీట్లు గెలుచుకున్నప్పటికీ బీహార్‌లో నితీష్ కుమార్‌ను సీఎం చేసిన బీహార్ ఫార్ములా మహారాష్ట్రలో అమలు చేయాలని శివసేన డిమాండ్ చేస్తోంది. ఏడుగురు శివసేన ఎంపీలు కూడా ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే స్థానిక మీడియా కథనాల ప్రకారం దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దాదాపు ఖరారు అయ్యినట్లు తెలుస్తోంది.

ROYAL JOURNALISM

# Constitution powerful tool to protect poorest section of society: Rahul

The Congress on Tuesday urged citizens to protect the ethos of the Constitution and said the struggle to defend India's inherent philosophy must be reinvigorated and reignited in the 75th year of its adoption.Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi said the Constitution is a powerful tool to protect the poorest and weakest sections of society, and the stronger it is, the stronger the country will be.In a swipe at the BJP, the opposition party also asserted that at a time when those out to destroy the Constitution are showing insincere commitment towards it, "our duty to protect it and fight for its true values becomes all the more relevant".Congress president Mallikarjun Kharge said the people of India should come together to protect each and every thought expressed in the Constitution."The 75th year of the adoption of the Constitution has begun today. I extend my warmest wishes to all Indians on this historic occasion," the Congress president said in a post on X."The Constitution of India, painstakingly and carefully drafted by our foremothers and forefathers is the lifeblood of our nation. It guarantees us social, economic and political rights. It constitutes India into a sovereign socialist democratic republic," he said.Justice, liberty, equality and fraternity are not just ideals or ideas, they are the way of life for 140 crore Indians, Kharge asserted."Today, we recall the tremendous contribution of the Constituent Assembly and its prolific members. We are forever indebted to their vision and wisdom," he said.Kharge said Pandit Jawaharlal Nehru, Babasaheb Dr BR Ambedkar, Sardar Vallabhbhai Patel, Maulana Abul Kalam Azad, Dr Rajendra Prasad, KM Munshi, Sarojini Naidu, Alladi Krishnaswamy Ayyar, Rajkumari Amrit Kaur and several eminent personalities were not just revered national icons but inspiring personalities who became the torchbearers of hope for generations together.No mention of the Constituent Assembly should be complete without recalling the contribution of the 15 women members who provided equally important inputs for an inclusive India, the Congress president said."We must also not forget that the Constituent Assembly received uncountable suggestions from ordinary citizens which are a matter of record," he said.The Objectives Resolution moved by Nehru and Ambedkar's momentous last speech to the Constituent Assembly form the Magna Carta in protecting the tenets of the Constitution, he said."We, the patriotic citizens of India, now have the onerous task of protecting the ethos of the Constitution," Kharge said.We, the people of India, should, therefore, come together to protect each and every thought expressed in the Constitution," he said.In the 75th year of the Constitution's adoption, the struggle to defend India's inherent philosophy must be reinvigorated and reignited, just like the era of the national movement, the Congress president said.Former Congress chief Rahul Gandhi said, "Heartiest greetings to all of you on Constitution Day. The basic spirit of our Constitution is that justice and rights should be equal for all. Everyone should get an opportunity to live with self-respect.""The Constitution is a powerful tool to protect the poorest and weakest sections of society. The stronger it is, the stronger our country will be," he said."On this day, I salute the fighters, martyrs and every member of the Constituent Assembly who protected the idea of the Constitution and reiterate my resolve to protect it," Gandhi said.Congress general secretary Priyanka Gandhi Vadra said that freedom fighters and great people together created a Constitution that ensured freedom, equality, fraternity and justice for crores of Indians."Our Constitution is the protective shield of crores of Indians which gives them every kind of rights. Happy Constitution Day to all the people of the country," she said."Salute to the great ancestors, martyrs, revolutionaries and every member of the Constituent Assembly. This democracy and Constitution, obtained from their tireless hard work and sacrifices, is our pride. Come, let us pledge that we will protect it in every situation," Priyanka Gandhi said in her post in Hindi on X.Congress general secretary in-charge organisation K C Venugopal said India marks an important landmark as it celebrates the 75th Constitution Day today, a day when Ambedkar's revolutionary text was adopted by the Constituent Assembly.The Constitution of India is not merely a document, it is India's soul and history of millennia in motion, he said in a post on X."A living document that gives hope to 140 crore Indians, the Constitution is what keeps the ideals of justice, equality, inclusivity and democracy alive in India," Venugopal said."At a time when those out to destroy the Constitution are showing insincere commitment towards it, our duty to protect it and fight for its true values becomes all the more relevant," Venugopal said.Congress general secretary in-charge communications Jairam Ramesh recalled two books on the 75th anniversary of the adoption of the Constitution of India by the Constituent Assembly.Many books have been, and continue to be written on the making of the Constitution. But two have become evergreen classics, he said."Granville Austin's scholarly 'The Indian Constitution: Cornerstone of a Nation' first appeared in 1966. He had got unprecedented access to the private collections of a number of key personalities, especially Dr. Rajendra Prasad and K.M. Munshi. He had also interviewed many members of the Constituent Assembly," Ramesh said.B Shiva Rao's magisterial four-volume "The Framing of the Indian Constitution" was published in 1968, he noted. It has a

# Centre leveraging innovation, technology for continuous capacity building of teachers: Pradhan

Centre leveraging innovation, technology for continuous capacity building of teachers: Pradhan The Centre is leveraging innovation and technology for continuous capacity building of teachers in the spirit of new National Education Policy (NEP), Union Minister of Education Dharmendra Pradhan said on Monday.The minister made the comments at the launch of 'The Teacher App' which has been developed by Bharti Airtel Foundation and is dedicated to the capacity building of teachers."Teachers are the real karmyogis building the




future generation. We are leveraging innovation and technology for continuous capacity building of teachers in spirit of NEP 2020," he said. "Enlightened teachers make enlightened students. As India marches ahead in the knowledge-driven 21st century, teachers will play a pivotal role in mapping the future opportunities and ensuring our youth lead the growth story," he added.Pradhan said the app will go a long way in empowering the teachers through continuous capacity building using innovative course content, technology and community building features.

# Ex-OSD to Ashok Gehlot held in phone-tapping case, granted bail


Ex-OSD to Ashok Gehlot held in phone-tapping case, granted bail Delhi Police has arrested Lokesh Sharma, the former OSD to ex-Rajasthan Chief Minister Ashok Gehlot, in a phone-tapping case of 2020 based on a complaint lodged by Union minister Gajendra Singh Shekhawat, officials said on Monday.However, Sharma was granted bail by a local court soon after his arrest by the Crime Branch, police said.In April this year, Sharma claimed that Gehlot gave him audio clips of purported telephonic conversations between Shekhawat and some Congress leaders discussing "toppling" the then Congress government in Rajasthan in 2020, when the state faced a political crisis.Police sources said the former officer on special duty (OSD) to Gehlot came to Delhi on Sunday night after being summoned by the Crime Branch.In March 2021, Shekhawat lodged a complaint with the Crime Branch alleging illegal phone-tapping by the Gehlot-led Rajasthan government.Sharma was accused of illegally recording telephone conversations, which were later leaked to the media.Based on Shekhawat's complaint, Delhi Police registered an FIR against Sharma in March 2021 on charges of criminal conspiracy, criminal breach of trust, and unlawful interception of telegraphic signals (telephone conversations). Subseq uently, the Crime Branch questioned Sharma multiple times in the past over three years at its office in Rohini.Initially, Sharma told the police that he got the audio clips of Shekhawat's purported conversations with some Congress leaders from social media. But later he claimed that Gehlot gave him a pen drive that contained the alleged clips.As per official sources, Sharma has been cooperating with the investigation by providing information



and documents related to the case."I have submitted all the details related to the phone-tapping case. I have maintained since the beginning that I did not have any role in this case. It was not in my jurisdiction to tap someone's phone. Ashok Gehlot, who was the chief minister then, himself gave me a pen drive containing the clips which I made viral on his direction," Sharma told mediapersons in September this year.

# Constitution helped in country's transformation: CJI Khanna

Chief Justice of India Sanjiv Khanna on Tuesday said India has emerged as a vibrant democracy and a geopolitical leader, and the Constitution of the country has helped in this transformation.India has had a transformative journey from a nation, which under the aftermath and horrors of partition saw widespread illiteracy, poverty, lack of robust democratic system of checks and balances, to one which has now become a self-assured leader, the CJI said."But at the back of it is the Constitution of India, which has helped this transformation. It is today a way of life that has to be lived up to," Justice Khanna said, while speaking at the Constitution Day function organised by the Supreme Court Bar Association (SCBA) at the apex court.Since 2015, November 26 is observed as Constitution Day to commemorate the adoption of the Constitution of India by the Constituent Assembly in 1949. Earlier, the day was observed as Law Day.Attorney General R Venkataramani, SCBA president and senior advocate Kapil Sibal also addressed the gathering.In his address, Justice Khanna highlighted the importance and contribution of the Bar and said, "We often refer to the judiciary as persons in robes, that is, the judges, but judiciary equally represents the Bar"."I cannot visualise the judiciary where the members of the Bar are not a part and parcel of it. You are as much part of the judiciary as the



judges," he said.The CJI said he was a member of the Bar from 1983 to 2005, when he got elevated as a judge, and his tenure as a member of the Bar is longer than his tenure as a judge."Judges come from the Bar and go back to the Bar. We belong to the Bar. The better the Bar, the better the judges," he said.Justice Khanna said the Supreme Court has had a very strong and good legacy and there are decisions right from environmental law, privacy laws, fundamental rights to the basic structure doctrine."Many of these decisions, I do not think would have been possible without the contribution and efforts of the member of the Bar," he said.Justice Khanna said since he has taken over as the CJI, he has made various attempts to look into the issues and problems faced by Bar members.He referred to the steps taken, including setting up notice boards outside the courtrooms where physical cause list is shown and improving the Wi-Fi services in the top court."I have one request to make and I hope it will be taken in the right spirit. I have been repeatedly getting requests for re-circulation of letters of adjournment. I have looked into the data," Justice Khanna said while pointing out that the data showed there were about 9,000 to 10,000 applications or letters for adjournments being circulated every three months."So, it is not going to be possible for us to go back to the earlier system. Whatever system we have now adopted, we can, if you come up with some suggestions for improvements, look into it, but going back to the earlier system may be counter-productive," he said.The CJI said the apex court received about 1,400 applications in the new system in the last 11 months."You can see the difference. From 100 applications a day to about 150 applications a month. That's a huge change and let us, therefore, go with the right spirit," he said.Justice Khanna said today is the day to introspect, to look into and assess the strong points and weaknesses."As the Attorney General has rightly pointed out, it is a day when we look at the scorecard. We don't think the scorecard is blank. We have good scores but there are issues which we have to tackle. And let us unifiedly tackle those issues with the members of the Bar and the judiciary both contributing to this...," he said.

# Eknath Shinde Resigns, To Serve As Caretaker Chief Minister Amid Maharashtra Suspense

Eknath Shinde has resigned as Maharashtra Chief Minister, days after Mahayuti coalition's landslide victory in Maharashtra. The speculation over the next chief minister continues.Eknath Shinde resigned as the Chief Minister of Maharashtra on Tuesday and was appointed the caretaker chief minister by Governor CP Radhakrishnan.Shinde, along with his deputies Devendra Fadnavis and Ajit Pawar had arrived at the Raj Bhavan to meet the Governor, as the Maharashtra assembly term comes to an end today. However, the suspense over who will be the next chief minister of Maharashtra continues.Days after the Bharatiya Janata Party (BJP)-led ruling Mahayuti won a landslide victory in the assembly elections, shattering the Congress-led Maha Vikas Aghadi's dream to wrest power.The government formation in Maharashtra, which appeared likely immediately after the BJP-led coalition's thumping victory, has been delayed due to Shiv Sena's insistence that Eknath Shinde continue as the chief minister.The Mahayuti coalition, comprising the Shiv Sena, BJP and Ajit Pawar-led Nationalist Congress Party (NCP), retained power by winning 230 of the 288 assembly seats in the just-concluded state polls, leaving the Aghadi with just 46 seats.The BJP, led by Fadnavis, won the highest-ever 132 seats for the party, while the Shiv Sena led by Shinde bagged 57 seats and NCP won 41 seats to take the Mahayuti total to 230 seats.On November 23, Fadnavis denied any dispute over the chief minister's post, saying leaders of the Mahayuti would decide on the issue.Fadnavis served as Maharashtra's Chief Minister in 2014, completing a full five-year term while in coalition with the then-undivided Shiv Sena.After the 2019 assembly elections, the BJP, under Fadnavis, briefly formed a government with Ajit Pawar, who was sworn in as Deputy Chief Minister. However, the government lasted only 80 hours, as Ajit Pawar pulled out to again be with his uncle, Sharad Pawar, the current NCP (SP) chief.

# INDIA Blames Rahul Gandhi's '3 Mistakes' For Maharashtra Loss. Here's What They Are

The ripple effect of the Congress-led Maha Vikas Aghadi's (MVA) defeat in the Maharashtra assembly elections is now being felt by the Indian National Developmental Inclusive Alliance (INDIA) bloc. The first sign of it was seen at a meeting of the bloc called by Congress chief Mallikarjun Kharge, which the Trinamool Congress (TMC) did not attend.the TMC said its leaders were busy at their national executive meeting in Kolkata. But the TMC was aware of the first day of parliament and hence their absence was glaring.A top TMC leader told News18: "The Trinamool convincingly won all six assembly seats that went for bypolls. Other than the Bharatiya Janata Party (BJP), we were also facing two INDIA bloc parties, Congress and CPM, who put up candidates in every seat. We do not have an electoral alliance with any party in the bloc, so this is not a question we need to answer."

But matters took a serious turn, when TMC's Kalyan Banerjee said that TMC chief Mamata Banerjee should be made the leader of the INDIA bloc.



THE THREE KEY MISTAKES

What is the anger about? What has gone wrong? What are the main mistakes made by Congress leader Rahul Gandhi which allies feel had an impact on the bloc?Veer Savarkar and Gandhi's attacks on him: This is something both Sena UBT chief Uddhav Thackeray and Sharad Pawar, who heads a Nationalist Congress Party (NCP) faction, had a problem with. They now feel this hurt them in the polls and also helped the BJP with its agenda of "batoge toh katoge". But they say Gandhi did not pay heed and went on about it, despite a warning that it would hurt.Caste survey: Many among the allies felt that the Congress was unable to counter the narrative by the BJP that if the Congress came to power it would end reservation. The fire of this narrative would singe allies namely the TMC, Samajwadi Party (SP) and Aam Aadmi Party (AAP) ahead of other state polls .Attack on PM as being involved in crony capitalism: This, many allies felt, would just not work. They had asked Gandhi not to push this narrative, but he did not pay heed.In fact, sources say that some within Gandhi's group, too, had advised him against the "Constitution in danger" narrative. But Gandhi refused to give up, treating it as a core issue.

# Indian Constitution is a live, progressive document, says President Murmu



Addressing a joint sitting of both Houses of the Parliament on the occasion of 75th anniversary of the Constitution of India, President Droupadi Murmu said that the Indian Constitution is a live and a progressive document, which was written down to incorporate new ideas, in accordance with the demands of the changing times. "Through our Constitution, we have achieved the goals of social justice and inclusive development," she said. The President also released a commemorative coin, a stamp, and three books on the Constitution to commemorate the occasion. A day earlier, Opposition leaders wrote to Lok Sabha Speaker Om Birla, urging him to allow their members in both Houses to speak during the function, which was met with accusation that "some of the Opposition parties" of giving reactions without knowing the actual arrangement.Prime Minister Narendra Modi, Union Home Minister Amit Shah and Congress president Mallikarjun Kharge were amongst the first to extend their wishes on the occasion of the 75th anniversary of the Constitution. Taking to X, Shah wrote: "The strength of democracy of a huge country like India is our Constitution, which gives the mantra of national unity and integrity by ensuring justice and equal rights to every person." Kharge, on the other hand, recalling the contribution of the Constituent Assembly, said: "Today, we recall the tremendous contribution of the Constituent Assembly and its prolific members. We are forever indebted to their vision and wisdom."'We, the people of India': On the eve of Constitution Day, the Supreme Court dismissed petitions challenging the constitutional validity of the 42nd amendment by which the words 'secular' and 'socialist' were added to the Preamble of the Constitution. The apex court underlined that "these terms have achieved widespread acceptance, with their meanings understood by 'We, the people of India' without any semblance of doubt".

# Donald Trump's Shocking Plan to Ban Transgenders from Military!




With each shift in leadership, policy is frequently compared to a clock that swings back and forth. But under Donald Trump, the LGBTQIA+ community in the United States feels as though the swing is swinging dangerously in the direction of exclusion. Trump, the 78-year-old president-elect, is reportedly preparing to extend and reinstate his divisive ban on transgender people in the military, which has caused national outrage and concern. According to Reports, this executive order could lead to the medical discharge of transgender service members, deeming them "unfit" for duty. During his first presidency, Trump had barred transgenders from joining the armed forces but permitted those already enlisted to continue serving. This time, it appears even those currently serving may face expulsion—a stark escalation in policy. If reports are accurate, this order could come into effect on January 20, his first day in office.There could be a big impact. There are an estimated 15,000 transgender people serving in the U.S. military at the moment. About 2,200 employees received formal diagnoses of gender dysphoria after President Joe Biden overturned Trump's original ban, and many more identified as a gender other than their assigned gender at birth. For them, this move is about identity, acceptance, and dignity more than it is about a job.There could be a big impact. There are an estimated 15,000 transgender people serving in the U.S. military at the moment. About 2,200 employees received formal diagnoses of gender dysphoria after President Joe Biden overturned Trump's original ban, and many more identified as a gender other than their assigned gender at birth. For them, this move is about identity, acceptance, and dignity more than it is about a job.

# TDP Enrolls 50 Lakh Members In 29 Days



The Telugu Desam Party is widely regarded as the party with the most loyal cadre. This was evident in the case of the recent election when the party, in alliance with NDA stormed to power by winning 164 out of the 175 MLA seats in the Andhra Pradesh assembly elections.In this context, TDP has now created history by becoming the first party in the history of Indian politics to enroll 50 lakh members in just 29 days.The Telugu Desam Party which has a strong structural integrity is now in the record books by enrolling 50 lakh members in such a short period of time. This is an unprecedented record of epic proportions.TDP's working president and its scion Nara Lokesh, as the General Secretary of the party, played a pivotal role in the campaign, fostering trust and strengthening the bond between karyakarthas and the party leadership. He was with the cadre all along and is now an integral part of this membership drive.If we roll back the memory to 2014, Nara Lokesh introduced life insurance and other welfare benefits for TDP members, making TDP the only political party in India to offer such security to its members. This is clearly showing positive effects on the membership drive now.As per ground level reports, the enrolment drive witnessed overwhelming participation from grassroots workers, highlighting the party's deep connection with its cadre and the public. Needless to say, this milestone reflects the immense trust and confidence people have in TDP's vision and leaders hip.With the current momentum, TDP predicts reaching 1 crore enrolments, setting a new benchmark in Indian political history. While TDP is already apart from the rest with its massive drive, attaining 1 crore memberships would make the yellow brigade a formidable force in Indian political demographic.








## ఒకప్పుడు సచిన్, సెహ్వాగ్, లారా లతో పోల్చారు.. ఇప్పుడు అన్ సోల్డ్ గా మిగిలాడు..



పృథ్వీ షా క్రికెట్ కెరీర్‌లో మరో దెబ్బ తగిలింది, ఐపీఎల్ 2025 మెగా వేలంలో అమ్ముడుపోకుండా పోవడం అతని ఆశలపై గట్టి దెబ్బగా మారింది. అతని మునుపటి ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ ద్వారా విడుదలైన అనంతరం, వేలంలో ఎవరు అతన్ని దక్కించుకోవడానికి ఇంట్రెస్ట్ చూపించకపోవడం అతని భవిష్యత్తును మరింత అనిశ్చితంగా మార్చింది. యువ భారత ఓపెనర్‌గా ఎంతో ప్రతిభ కలిగి ఉన్నప్పటికి ఫిట్‌నెస్ సమస్యలు, వివాదాలు, అస్థిర ఫామ్ అతని విలువను తగ్గించాయి.ఐపీఎల్ వేలానికి పృథ్వీ షా రూ.75 లక్షల బేస్ ధరతో ప్రవేశించినప్పటికీ, ఏ ఒక్క ఫ్రాంచైజీ కూడా అతనిపై ఆసక్తి చూపలేదు. ఒకప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున విశేష ప్రతిభ కనబరిచి ప్రశంసలు పొందిన షా, ఆ తర్వాత వివాదాలతో, క్రమశిక్షణ లేమితో తన స్థానాన్ని కోల్పోయాడు. ముంబై రంజీ ట్రోఫీ జట్టు నుంచి కూడా అతన్ని తొలగించడం, అతని ప్రస్తుత పరిస్థితికి ప్రతీకగా నిలిచింది.ఫిట్‌నెస్ సమస్యలు మాత్రమే కాదు, మైదానంలో షా ప్రవర్తన కూడా క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశమైంది. రికీ పాంటింగ్, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధాన కోచ్‌గా ఉన్న సమయంలో, ఫామ్ లేమితో ఉన్న షా నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడానికి నిరాకరించిన సంఘటనను గుర్తుచేశారు. ఈ అతనిపై ప్రశ్నలు లేవనెత్తింది.ఐపీఎల్ 2025 వేలంలో విక్రయించబడని ఆటగాళ్లలో శార్దూల్ ఠాకూర్, అజింక్య రహానేలు కూడా ఉండగా, న్యూజిలాండ్ స్టార్ కేన్ విలియమ్సన్, గ్లెన్ ఫిలిప్స్ లాంటి ఆటగాళ్లు కూడా అమ్ముడుపోలేదు. వాషింగ్టన్ సుందర్ రూ.3.20 కోట్లకు గుజరాత్ టైటాన్స్‌కి అమ్ముడవ్వగా, ఫాఫ్ డు ప్లెసిస్ రూ.2 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరారు.పృథ్వీ షా తన కెరీర్‌ను పునరుద్ధరించడానికి ఇంకా ప్రయత్నించాలని ఈ పరిణామం సూచిస్తోంది. అతని ప్రతిభకు సందేహం లేదు, కానీ ఫిట్‌నెస్, క్రమశిక్షణ సమస్యలను అధిగమించకుండా, అతను క్రికెట్‌లో తన స్థానాన్ని తిరిగి పొందడం సవాలుగా మారింది. ఐపీఎల్ వేలంలో అమ్ముడుపోకపోవడం అతనికి ఓ అవమానం కావచ్చు, కానీ ఇది అతనికి ఒక గుణపాఠంగా మారి తన ఆటపై మరింత శ్రద్ధ పెట్టేలా ప్రేరేపించవచ్చు.కాగా ఒకప్పుడు పృథ్వీషా తన టాలెంట్ తో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాడు. సచిన్, సెహ్వాగ్, లారా కలిస్తే ఎలా ఆడతారో షా ఒక్కడే అలా అడతాడని మన్ననలు పొందాడు. అలాంటి ప్లేయర్ ఈ రోజు ఐపీఎల్ లో కనీస ధరకు కూడా అమ్ముడు కాకపోవడానికి క్రమశిక్షన లేకపోవడమే కారణమని క్రీడా విశ్లేషకులు అంటున్నారు.

## టీమిండియా షాకింగ్ న్యూస్.. పెర్త్ నుంచి భారత్‌కు తిరిగిరానున్న గౌతమ్ గంభీర్.. కారణం ఏంటంటే?



పెర్త్ టెస్టు గెలిచిన తర్వాత ఆస్ట్రేలియా నుంచి ఓ షాకింగ్ న్యూస్ వచ్చింది. ఈ వార్త భారత్‌కు తిరిగి వస్తున్న భారత కోచ్ గౌతమ్ గంభీర్‌కు సంబంధించినది కావడం గమనార్హం. గంభీర్ హఠాత్తుగా తిరిగి రావడానికి గల కారణాలు వెల్లడి కాలేదు. అయితే, దీని వెనుక కారణం వ్యక్తిగతం అని భావిస్తున్నారు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, గంభీర్ భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియాకు కోచ్ ఎవరు చేయనున్నారనే సందేహాలు వస్తున్నాయి.


**పింక్ బాల్ టెస్టుకు ముందే జట్టులో చేరనున్న గంభీర్..**

భారత్-ఆస్ట్రేలియా మధ్య రెండో టెస్టు గులాబీ బంతితో జరగనుంది. డిసెంబర్ 6 నుంచి 10 వరకు అడిలైడ్‌లో ఈ మ్యాచ్ జరగనుంది. పింక్ బాల్ టెస్టు ప్రారంభానికి ముందే గౌతమ్ గంభీర్ ఆస్ట్రేలియాకు తిరిగి రావడం విశేషం.

**బీసీసీఐకి సమాచారం..**

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గంభీర్ భారత్‌కు తిరిగి రావడం గురించి బీసీసీఐకి సమాచారం ఇచ్చాడని వెల్లడించింది. రెండో టెస్టుకు ముందే జట్టులోకి వస్తాడని కూడా పేర్కొంది. అతను తిరిగి రావడానికి గల కారణాన్ని మాత్రం చెప్పలేదు.

## కాశీ గంగలో సుప్రీత.. అందమైన హంసలా..



టాలీవుడ్ సీనియర్ నటి సురేఖ వాణి కూతురు సుప్రీత నాయుడు సోషల్ మీడియాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంటూ, తన గ్లామర్ పిక్స్‌తో యూత్‌ను మెస్మరైజ్ చేస్తోంది. తాజాగా, ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. చీరలో సాంప్రదాయ సోయగాలను హైలైట్ చేస్తూ, ఆ నవ్వుతోనే ఫ్యాన్స్‌ను మాయ చేసింది.సుప్రీత చీరలో ఉన్న ఈ ఫోటోలు గ్లామర్‌తో పాటు సాంప్రదాయాల కలయికగా చాలా ప్రత్యేకంగా నిలిచాయి. లైట్ బ్లూ చీరతో పాటు ఆమె సింపుల్ లుక్‌లోనే స్పెషల్‌గా కనిపించింది. కాశీ గంగ మందిరం చారిత్రాత్మక వైభవం, వెలుగుల్లో మరింత అందంగా మారగా, సుప్రీత రూపం ఈ ఫోటోలకు అదనపు ఆకర్షణగా నిలిచింది. తన ఫ్యాషన్ స్టేట్మెంట్‌ను ఫ్యాన్స్‌కు మరింత దగ్గరగా తీసుకెళ్లే సుప్రీత, చీరలో ఇలా పరికిస్తూ మరోసారి ట్రెండింగ్ లిస్టులో చేరిపోయింది.ఫ్యాన్స్ ఈ ఫోటోలను పాజిటివ్‌గా రిసీవ్ చేస్తూ, "సాంప్రదాయానికి అర్థం చెప్పే అందం" అంటూ కామెంట్లు చేస్తున్నారు. తల్లి సురేఖ వాణి తరచూ పబ్లిక్ ఈవెంట్స్‌లో కనిపించేవారైనా, ఇప్పుడు సుప్రీత తన ప్రత్యేక క్రేజ్‌ను ఏర్పరచుకుంటోంది. ఆమె ఫ్యాషన్, గ్లామర్, సింప్లిసిటీగా ఉన్న లుక్స్, సోషల్ మీడియాలో ఆమెను మరో లెవెల్‌కు తీసుకెళ్తున్నాయి.ఇదిలా ఉంటే, సుప్రీత త్వరలో హీరోయిన్‌గా వెండితెరపై కనిపించబోతోంది. ప్రస్తుతం తన మొదటి సినిమాలో నటిస్తూ బిజీగా ఉన్న ఆమె, ఆ సినిమా విడుదల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. తల్లి పేరుతో కాకుండా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకోవాలనే పట్టుదలతో ముందుకు సాగుతుంది ఈ అందాల తార. మరి అమ్మడికి రాబోయే రోజుల్లో ఎలాంటి ఆఫర్స్ అందుతాయో చూడాలి.


## చీర కట్టి చూపు తిప్పనివ్వని బ్యూటీ



నితిన్ హీరోగా నటించిన 'లై' సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా పరిచయం అయిన తమిళ్ బ్యూటీ మేఘా ఆకాష్ మొదటి సినిమాతో ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కించుకోలేక పోయింది. 2017లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన మేఘా ఆకాష్ ఆ వెంటనే నితిన్‌తోనే మరోసారి చల్ మోహన్ రంగా సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా సైతం బాక్సాఫీస్ వద్ద నిరాశ మిగిల్చింది. టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్ పడటంతో కోలీవుడ్‌లో తన అదృష్టంను పరీక్షించుకునేందుకు అక్కడ అడుగు పెట్టింది. మొదటి సినిమానే సూపర్ స్టార్ రజనీకాంత్ పేట కావడంతో అక్కడ అందరి దృష్టిని ఈ అమ్మడు ఆకర్షించింది. కానీ ఆ సినిమా కమర్షియల్‌గా విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది.తమిళ్, హిందీలో వరుసగా ఏడాదికి రెండు మూడు సినిమాల చొప్పున చేస్తూ వచ్చిన మేఘా ఆకాష్ తెలుగులో దాదాపు మూడు ఏళ్ల గ్యాప్ తర్వాత రాజ రాజ చోర సినిమాలో నటించింది. మేఘా ఆకాష్ ఈ భాష ఆ భాష అనే తేడా లేకుండా ప్రతి భాషలోనూ వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేస్తూ వస్తుంది. ఈ మధ్య కాలంలో ఈమె వరుసగా సినిమాలు చేస్తోంది. ముఖ్యంగా గత ఏడాది ఈమె నుంచి ఏకంగా ఏడు సినిమాలు వచ్చాయి. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద పర్వాలేదు అనిపించాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఈమె నుంచి రెండు సినిమాలు రాగా మరో రెండు సినిమాలు విడుదలకు రెడీగా ఉన్నాయి. త్వరలోనే ఆ సినిమాలు సైతం వచ్చే అవకాశాలు ఉన్నాయి.సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా మేఘా ఆకాష్ అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. తాజాగా చీర కట్టులో కనిపించిన మేఘా కన్నుల విందు చేసింది. చీర కట్టి స్కిన్ షో చేస్తే జనాలు చూస్తారు. కానీ మేఘా ఆకాష్ స్కిన్ షో చేయకుండానే జనాలు చూపు తిప్పుకోకుండా చూసే విధంగా అందంగా ఉంది. ఈ స్థాయి అందం చీర కట్టులో మేఘా ఆకాష్ కి మాత్రమే సాధ్యం అనే అభిప్రాయంను నెటిజన్స్ వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు, వీడియోలు రెగ్యులర్‌గా వైరల్ కావడం మనం చూస్తూనే ఉంటాం. ఇప్పుడు కూడా అదే విధంగా ఈ అమ్మడి అందాల విందు ఫోటోలు వైరల్ అవుతున్నాయి.ఆరు ఏళ్లుగా ప్రేమలో ఉన్న మేఘా ఆకాష్ ఇటీవలే పెళ్లి పీటలు ఎక్కింది అనే విషయం తెల్సిందే. సాయి విష్ణుతో 22 ఆగస్టు 2024న నిశ్చితార్థం అయింది. ఈ జంట 15 సెప్టెంబర్ 2024న చెన్నైలో సంప్రదాయ వివాహ వేడుకలో వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత సినిమాల ఎంపిక విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, ముందు ముందు వరుసగా సినిమాలు చేస్తానంటూ మేఘా ఆకాష్ ఒక ఇంటర్వ్యూలో ప్రకటించింది. అలాగే అందాల ఆరబోత విషయంలోనూ పెళ్లికి ముందు ఎలా అయితే ఉందో ఇప్పుడూ అదే తరహాలో వ్యవహరిస్తాను అంటూ ప్రకటించింది. అంతే కాకుండా మేఘా ఆకాష్ ఇతర హీరోలతో కలిసి ఎక్కువ సినిమాల్లో నటించేందుకు సైతం ఆసక్తి చూపిస్తుంది.

## బాలయ్య సంక్రాంతి సినిమాలు.. ఎన్ని హిట్టు, ఎన్ని ఫట్టు?

నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం "డాకు మహారాజ్". బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా 2025 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. జనవరి 12న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇటీవలే డేట్ కూడా అనౌన్స్ చేశారు. గతేడాది సంక్రాంతికి 'వీర సింహా రెడ్డి' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టిన బాలయ్య.. ఈసారి కూడా అదే రిపీట్ చేస్తాడని అభిమానులు భావిస్తున్నాయి.గతంలో బాలకృష్ణ నటించిన చాలా సినిమాలు ఇదే సీజన్ లో రిలీజ్ అయ్యాయి. ఇప్పటి వరకూ ఆయన 108 సినిమాల్లో నటిస్తే, వాటిలో 22 చిత్రాలు సంక్రాంతి పండుగకే థియేటర్లలోకి వచ్చాయి. అందులో ఎక్కువ శాతం సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలే సాధించాయి. అందుకే బాలయ్యకు సంక్రాంతి హీరో అనే పేరు వచ్చింది. ఇప్పుడు తన 109వ సినిమాతో మరోసారి ఫెస్టివల్ బరిలో దిగుతుడం, నటసింహం ఈ మధ్య మంచి ఫామ్ లో ఉండటంతో అందరిలో అంచనాలు నెలకొన్నాయి.బాలకృష్ణ కెరీర్ ప్రారంభంలో నటించిన 'వేములవాడ భీమకవి' (1975) సినిమా సంక్రాంతికి రిలీజైంది. ఆ తర్వాత 'దాన వీర శూర కర్ణ' (1977 ), 'అనురాగ దేవత' (1982) చిత్రాలు విడుదలయ్యాయి. కాకపోతే వీటిల్లో ఆయన తండ్రి ఎన్టీఆర్ మెయిన్ హీరో. బాలయ్య సోలో హీరోగా మారిన తర్వాత 'డిస్కో కింగ్' (1984) మూవీతో తొలిసారిగా పొంగల్ సీజన్ లో వచ్చారు. ఇదే క్రమంలో 'ఆత్మబలం', 'భార్గవ రాముడు', 'ఇన్స్పెక్టర్ ప్రతాప్', 'ప్రాణానికి ప్రాణం' సినిమాలు ఆడియన్స్ ముందుకు వచ్చాయి.90వ దశకంలో బాలయ్య నటించిన 'వంశానికొక్కడు', 'పెద్దన్నయ్య' సినిమాలు సంక్రాంతికి వచ్చి హిట్టు కొట్టాయి. 'సమర సింహారెడ్డి' చిత్రం సూపర్ హిట్టైంది. ఆ తర్వాత 'నరసింహ నాయుడు' (2001) మూవీ బ్లాక్ బస్టర్ అవ్వగా.. 'వంశోద్ధారకుడు', 'సీమ సింహం' సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. 'లక్ష్మీ నరసింహా' (2004) హిట్ స్టేటస్ సాధించగా.. 'ఒక్క మగాడు' (2008), 'పరమవీర చక్ర' (2011) చిత్రాలు బిగ్గెస్ట్ డిజస్టర్లుగా మారాయి.2016 నుంచి 2019 వరకూ బాలయ్య ప్రతీ ఏడాది సంక్రాంతికి ఒక సినిమా ఉండేలా చూసుకున్నారు. అయితే 'డిక్టేటర్' యావరేజ్ ఫలితాన్ని అందుకోగా.. 'గౌతమి పుత్ర శాతకర్ణి' సీజన్ ను క్యాష్ చేసుకుని హిట్ అనిపించుకుంది. 'జై సింహా' పరాజయం చెందగా.. 'ఎన్టీఆర్ కథానాయకుడు' మూవీ అల్ట్రా డిజాస్టర్ అయింది. ఇక చివరగా 2023 పొంగల్ కి వచ్చిన 'వీర సింహా రెడ్డి' చిత్రం ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో 2025 ఫెస్టివల్ సీజన్ లో 'డాకు మహారాజ్' మూవీ రిలీజ్ కాబోతోంది.సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో 'డాకు మహారాజ్' సినిమా రూపొందుతోంది. ఇందులో బాలయ్య విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. బాబీ డియోల్ విలన్ గా నటిస్తున్న ఈ సినిమాలో.. శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతెలా, ప్రగ్యా జైస్వాల్ మహిళా పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మరి ఈ సంక్రాంతికి 'గేమ్ చేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలను తట్టుకొని బాలకృష్ణ మూవీ ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM